VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

సంపుటి 24 సంచిక 165 | విజయవాడ 21-9-74 శనివారం | 4 పేజీలు 25 పైసలు

కండ్లకు రక్షణ కల్పించు అద్దమును జ్ఞాపకముంచుకొనుడు

దర్బారు కాటుక [రిజిస్టర్డు]

దర్బారు కాటుక, తిలకం ... తయారుచేయువారు ...

రాంబీర్ కంపెనీ, బొంబాయి-4.

ఏజెంట్లు : శ్రీ వెంకటేశ్వర ట్రేడింగ్ ఏజన్సీస్, విజయవాడ-1. ఫోన్ : 7716

కాకినాడవద్ద మధ్యరకం నౌకా నిర్మాణసంస్థ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడవద్ద ప్రైవేటు రంగంలో ఒక మధ్యరకం నౌకా నిర్మాణ సంస్థ నెలకొల్పబడింది.

ఈ సంస్థ చిన్న చిన్న నౌకలను, చేపలు పట్టే ట్రాలర్లను తయారు చేస్తుందని, ఈ సంవత్సరాంతానికి ఉత్పత్తులు జరుగుతాయని ప్రాజెక్టు చైర్మన్ కెప్టెన్ డి. బి. పార్థసారథి తెలియజేశారు.

ఈ సంస్థ ఉత్పత్తులు ఎగుమతి చేయబడతాయని, అందుకు సంప్రదింపులు కూడా జరుగుతున్నాయని ఆయన ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

రు. 27 లక్షల వార్షిక పెట్టుబడితో మాత్రమే ఉత్పత్తి ప్రారంభించే ఈ సంస్థ యూనిట్ మొదటి దశలో కోటి రూపాయల అర్డర్లు కలిగి వుంటుందని ఆయన చెప్పారు.

5 గురు నక్సలైట్ల విడుదల

విశాఖపట్నం, సెప్టెంబరు 20

శ్రీకాకుళం జిల్లా దోమలారలో హత్యానేరంతో సంబంధ మున్నట్లు అరెస్టుచేయబడినబడుగురు నక్సలైట్లనునిన్న జిల్లా సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ సి. వీర భద్రయ్య విడుదలచేశారు.

ఈ బడుగురు గిరిజనులు 1972 జూన్‌లో పావన లచ్చయ్య హత్యలో ప్రముఖ నక్సలైట్ నాయకుడు ప్యాలాజాను, యితర 11 మందికి సహాయపడ్డారనే అనుమానంపై అరెస్టుచేయబడ్డారు.

అదనంగా 50 వేల టన్నుల పంచదార

పండుగలదృష్ట్యా విడుదలకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

అక్టోబరు, నవంబరు నెలల్లో ముఖ్యమైన పండుగలున్న దృష్ట్యా, స్వేచ్ఛా మార్కెట్టుకు అదనంగా 50 వేల టన్నుల పంచదార విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందులో సగం అక్టోబరు 1 నుండి 22 వరకు, మిగిలినది 23 నుండి నవంబరు 15 వరకు ఫ్యాక్టరీల నుండి విడుదల చెయ్యబడుతుంది.

అందుకనుగుణంగా ఫ్యాక్టరీలకు ఆర్డర్లు యివ్వబడ్డాయి.

తక్షణ సమస్యల పరిష్కారానికి భారత్-సోవియట్ ఒప్పందం

భారతప్రణాళికామంత్రి ధార్‌కు సోవియట్ ప్రధానికొసిగిన్ ప్రతిపాదన

మాస్కో, సెప్టెంబరు 19

భారత్-సోవియట్ యూనియన్‌ల మధ్య రక్షణ అవసర సరుకుల సరఫరాకు ఉభయ దేశాలమధ్య వాణిజ్యాన్ని సాధనంగా వినియోగించుకోవాలని సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న భారత ప్రణాళికా మంత్రి డి. పి. ధార్‌తోచర్చల సందర్భంగా సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ మేరు ఒక ప్రతిపాదన చేశారు.

ఉభయ దేశాల విదేశీ వాణిజ్య మంత్రులు అక్టోబరు నెల మధ్యలో సమావేశమైనప్పుడు ఉభయదేశాల అవసరాలపై చర్చించి, ఏయే సరుకుల సరఫరా, అవసరమో వివరమైన కార్యక్రమాన్ని రూపొందించుకోవచ్చునని కూడా వారు ఉభయులు అంగీకరించారు. సోవియట్‌యూనియన్ సర్వనరకు రావలసిందిగా భారత వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయకు యిదివరకే ఆహ్వానం పంపారు కూడా.

ఉభయ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలపై సుమారు 3 గంటలపాటు క్రెమ్లిన్ భవనంలోవారు సమీక్ష జరిపారు.

సజహోదాలు లేకుండా అరగంటసేపు కొసిగిన్, ధార్ చర్చలు జరిపారు.

ఈ సమావేశానికి ధార్‌తోబాటు భారత రాయబారి డాక్టర్ కె. యస్. హ్వెంకర్ ప్రణాళికాసంఘ సభ్యుడు ప్రొఫెసర్ ఎస్. చక్రవర్తి, సోవియట్ యూనియన్ తరపున విదేశీ ఆర్థిక సంబంధాల కమిటీ అధ్యక్షుడు సెమెన్‌స్కాచ్‌కోవ్, భారతదేశంలో సోవియట్ రాయబారి వి. ఎఫ్. మావ్‌త్సేవ్ చర్చలలో పాల్గొన్నారు.

భారతదేశంలో ఆర్థిక పరిస్థితులను స్థూలంగా వివరించి, ప్రధాని ఇందిరాగాంధీ భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థపైన ద్రవ్యోల్బణ ఒత్తిడులను అరికట్టేందుకు ఆర్థిక, ద్రవ్య వరంగా తీసుకున్న చర్యలను, చెల్లించవలసిన మొత్తాలను గురించి, మౌలికమైన పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో ఉత్పత్తిని హెచ్చించేందుకై చేపట్టిన తీవ్రమైన చర్యలను గురించి వివరించారు.

భారతదేశ ప్రణాళిక పరిమితులలో తీసుకున్న చర్యలపట్ల కొసిగిన్ సంతృప్తి వ్యక్తం చేశారు. సోవియట్ యూనియన్ ఉత్పత్తి ప్రణాళికలను సోవియట్ ఆర్థిక వ్యవస్థ అవసరాల మేరకు నిర్ణయించిన అభివృద్ధి లక్ష్యాన్ని గురించి కొసిగిన్ వివరించారు. పిడ్యుత్శక్తి అదనపు వనరులను అభివృద్ధి పరచేందుకై నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులను గురించి ఆయన వివరించారు.

తొలిసారిగా భారత ప్రణాళికా సంఘానికి సోవియట్ యూనియన్ ప్రణాళికా విధానికి మధ్య జరిగిన చర్చలకు కొసిగిన్ చాలా ప్రాధాన్యత యిచ్చారు.

ఉభయదేశాలమధ్య ఆర్థిక సంబంధాలు వివిధ రంగాలకు విస్తరించిన దృష్ట్యానూ ఉభయదేశాల ప్రణాళికా సంస్థలు దీర్ఘకాల స్థాయిలో ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకోవలసిన అవసరం ఏర్పడిందని ఆ విధంగా చెయ్యడం అవసరమని, ఎంతో ప్రయోజనకరమని, ఉభయపక్షాలు అంగీకరించాయి

భారత దేశం ఎదుర్కొంటున్న ఇబ్బందులను సోవియట్ ప్రధాని సావధానంగా విని, భారతదేశంలో అపారమైన ప్రకృతి వనరులు, మానవ శక్తిఉన్న దృష్ట్యా, భారత దేశం ప్రస్తుత కష్టాలను అధిగమించి, తప్పనిసరిగా అభివృద్ధి చెందగలదని తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఏర్పడిన యిబ్బందులను త్వరితగతిని దేశ అభివృద్ధికి, పుష్టి అభివృద్ధికి ఒక అవకాశంగా వినియోగించుకోవాలని చెప్పారు.

శాస్త్రీయంగా భారతదేశం ఎదుర్కొంటున్న యిబ్బందులను అధిగమించేందుకు సాధ్యమైనంతవరకు సోవియట్‌యూనియన్ సహాయపడుతుందని హామీయిచ్చారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రత్యేకించి ప్రధాన రంగాలలో యివరకే అంగీకరించబడిన పథకాలకు సంబంధించిన కార్యక్రమాలను త్వరితగతిని పూర్తి చెయ్యడంలో సంయుక్త కమిషన్ ఎంతో ప్రశంసనీయంగా పనిచేసింది.

సెప్టెంబరు 17 వ తేదీనుండి భారత-సోవియట్ సంయుక్త కమిషన్ రెండవ సారి సమావేశమై చర్చలు జరిపి, నిర్ణయాలు చేసిన దృష్ట్యా, చర్చలకు ముందుగానే విదేశీ ఆర్థిక సంబంధాల కమిటీ అప్రూవల్‌కు ఒప్పందం జరిగింది. ఉక్కు, బొగ్గు, విద్యుచ్ఛక్తి, నూనె, యంత్ర నిర్మాణ పరిశ్రమల అభివృద్ధికి సహాయపడేందుకు, అదనదేశాలలో ప్రాజెక్టుల స్థాపన, ఉత్పత్తిరోగ సహకారాన్ని అందచేసేందుకై ఒక కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఉభయదేశాలు ఒప్పందంలో సంయుక్తంగా నిర్ణయించాయి.

ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సహకారం నిమిత్తం నెలకొల్పబడిన భారత-సోవియట్ సంయుక్త కమిషన్ తిరిగి 1975 లో న్యూఢిల్లీలో సమావేశం అవుతుంది. తేదీలు తరువాత నిర్ణయింపబడతాయి.

ఒప్పందంపైన ప్రణాళికామంత్రి డి. పి. ధార్, సోవియట్ యూనియన్ తరపున స్కాచ్‌కోవ్ సంతకాలు పెట్టారు.

గత సంవత్సరం జరిగిన సహకార ఒప్పందం మేరకు వివిధ రంగాలలో కొనసాగిస్తున్న కార్యకలాపాలలో నిర్దిష్టమైన అభివృద్ధి సాధించినట్లు, ఆ యా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకై క్రియాశీలంగా పనులు కొనసాగింప బడుతున్నాయని ఒప్పందంలో పేర్కొన్నారు.

ఉక్కు రంగంలో సంవత్సరానికి 40 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చెయ్యడానికి వీలుగా, బిలాయ్, బొకారో కర్మాగారాల నిర్మాణాన్ని అదునాతనం చెయ్యడానికి భారత ప్రతినిధివర్గం ఆమోదించింది.

ఈ కార్యక్రమాన్ని యీ సంవత్సరాంతంలోగా పూర్తి చెయ్యవలసివుంది. సాధ్యమైనంత తక్కువ కాలంలో పై కార్యక్రమాన్ని పూర్తి చెయ్యడానికి వీలుగా ఉభయ దేశాల కమిటీలు చర్చలు జరిపి చర్యలు తీసుకుంటాయి.

సమూహ పనిని సమన్వయ పరచేందుకై సోవియట్ నిపుణులబృందం 1974 అక్టోబరులోగా భారతదేశం వస్తుంది.

విస్తరణ కార్యక్రమం పూర్తిచేసేందుకుగాను 1975 లో సోవియట్ యూనియన్ బిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలో ప్లేట్ మిల్లుకు 12 వేల టన్నుల పరికరాలు, బొకారోలోని ఉక్కుపోత కర్మాగారానికి 300 టన్నుల ఉక్కుపోత షాపు పరికరాలను సరఫరా చేస్తుంది. తర్వాత సంవత్సరాలలో ఆ మిల్లులకు ఎన్ని పరికరాలు కావాలో నిర్ణయించి ఆ మేరకు సరఫరా చేస్తుంది.

సోవియట్ యూనియన్ 1975 మార్చి డిసెంబరుల మధ్య రెండు ఉక్కు కరిగే యంత్రాలను ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు, సమూహాలు వగైరా బిలాయ్ కర్మాగారానికి, రాంచీలోని భారీ యంత్ర నిర్మాణ ఫ్యాక్టరీకి అందచేస్తుంది.

రాంచీలోని భారీ యంత్ర నిర్మాణ పరికరాల ఫ్యాక్టరీకి వాకింగ్‌డ్రాగ్‌లైన్ల నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేయడానికి సోవియట్ యూనియన్ సూత్రప్రాయంగా అంగీకరించింది.

భారత్‌కు కిసింగర్ "హామీ"

వాషింగ్టన్, సెప్టెంబరు 20

రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు కనుగొన్న అమెరికాపౌరుల పేర్లను తెలియచేస్తే 24 గంటలలో వారిని భారత్ నుండి ఉపసంహరించుకుంటామని భారత ప్రభుత్వానికి తెలియచేశానని అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్ చిన్న తెరిపారు.

సెనెట్ విదేశీ సంబంధాల కమిటీ ముందు సాక్ష్యమిస్తూ యీ విధంగా తెలియచేయడంద్వారా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా సి. ఐ. ఏ. రహస్య కార్యకలాపాలపై భారతదేశ భయాందోళనలను తొలగించేందుకు ప్రయత్నించానని కిసింగర్ చెప్పారు.

అమెరికా తన ప్రభుత్వాన్ని కూలద్రోస్తుందనే శ్రీమతి గాంధి అందోళనలను, భయాలను యిటీవల భయపడ్డ సి. ఐ. ఎ. కార్యకలాపాలు దృఢీకరించాయనే అమెరికా రాయబారి పాట్రిక్ మొనిహాన్ టెలిగ్రామ్‌పై కిసింగర్‌ను విచారణ కమిటీ ప్రశ్నించింది.

మొనిహాన్ వివేచికలు తరుచుగా వస్తుంటాయని, అవి చాలా పొడవుగా వుంటాయని వాటిని చదవటం ఆనందకరంగా వుంటుందని కిసింగర్ చెప్పారు.

కేబుల్‌లోమొనిహాన్ తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించారని కిసింగర్ తెలిపారు.

పాకిస్తాన్ యుద్ధం అనంతరం భారత దేశంతో అమెరికా సంబంధాలు మెరుగు పడ్డాయని వివరించారు.

చిలీ ఘటనలు

చిలీలో సి. ఐ. ఎ. రహస్య కార్యకలాపాలు "మైనారిటీ అధ్యక్షుడు" ఒక పార్టీ పాలనను ప్రవేశపెట్టకుండ నిరోధించేందుకు ఉద్దేశించబడ్డాయన చెప్పారు.

అలెండీ ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయటం లేక నిహారం కల్పించటం ఆ కార్యకలాపాల ఉద్దేశం కాదని, ప్రతిపక్షపార్టీలు సజీకంగా వుండే విధంగా చేయటమే కార్యకలాపాల ఉద్దేశమని అన్నారు.

అలెండీ ప్రభుత్వం పరిపాలన అసాధ్యంగా చేసేందుకు 1970-73మధ్య కాలంలో రు 6.40 కోట్లు ఖర్చుచేయటం జరిగిందని సి. ఐ. ఎ. సాక్ష్యాన్ని ఉటంకిస్తూ సెనెటర్ చర్చి అన్నారు.



బొంబాయిలో ఇటీవల ఆదాయపుపన్ను శాఖాధికార్లు స్వాధీనం చేసుకున్న బంగారం దిమ్మెలు, నాణేలు.

రాజధానిలో 40 వేలమంది విద్యార్థుల సమ్మె

విజయవాడ విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబరు 20

దేశవ్యాపిత డిమాండ్ల దినం పాటింపుకై విద్యార్థి, యువజన సమాఖ్యల పిలుపునందుకొని నేడు రాజధానిలో 40 వేల మందికిపైగా విద్యార్థులు తరగతులు బహిష్కరించి నగరమంతటా ప్రదర్శనలు జరిపారు.

11 డిగ్రీ కళాశాలలు, 2 మహిళా కళాశాలలు, 13 జూనియర్‌కాలేజీలు 22 హైస్కూళ్లను చెందిన విద్యార్థులు సమ్మె చేశారు. నోట్ పుస్తకాలు కంట్రోలు రేటుకే అమ్మాలని, అధిక ధరలు అరికట్టాలని, వారు ప్రదర్శనలలో నినాదాలిచ్చారు.

చార్మినార్, సిటీ కాలేజీ, మలక్‌పేట, కాచిగూడాల నుండి పెద్ద ప్రదర్శనలు బయల్దేరి సుల్తాన్ బజార్ క్లాక్‌టవర్ దగ్గర ముగిశాయి. అక్కడ జరిగిన సభనుద్దేశించి అఖిలభారత విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి అజీజ్‌పాషా, ప్రదేశ్ విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ రాఘవరావింహారావు, నగర విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు సదానంద్, ఆదిరెడ్డి, రాహుల్, రామిరెడ్డి, రజాకోమినాయ్ ప్రసంగించారు.

పోలీసుల మోకాలడ్డు

నగరంలో అదు కేంద్రాలనుండి ప్రదర్శనకై విద్యార్థులు ముందుగానే దరఖాస్తు పెట్టుకున్నారు. అయితే 4 కేంద్రాల నుండి ప్రదర్శనలకు పోలీస్ కమిషనర్ నిరాకరించారు.

దీనితో బహిరంగసభ వద్దకు ప్రదర్శనలుగా వెళ్ళాలనుకున్న విద్యార్థులకూ, అడ్డగించిన పోలీసులకూమధ్య ఘర్షణలు జరిగాయి. బద్రుకా కాలేజి, న్యూ సైన్స్‌కాలేజి, అంబేద్కర్ కాలేజి, కాచిగూడా జూనియర్ కాలేజీలవద్ద ఈ ఘటనలు జరిగాయి. విద్యార్థులను పోలీసులు చెదరగొట్టారు.

ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు వెంకటేశం, అనంతకుమార్‌లను అరెస్టు చేశారు.

విజయవాడలో

విజయవాడ, సెప్టెంబరు 20

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపునుసరించి నేడు దేశవ్యాపిత కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని వివిధ కళాశాలల, ఉన్నత పాఠశాలల విద్యార్థులు సమ్మెచేసి 'కోర్కెల దినం' పాటించారు.

విద్యా విధానంలో ప్రజాతంత్ర సంస్కరణలు, 18 సంవత్సరాలకే ఓటింగ్ హక్కు, తరిగిన కోర్కెలతో పాటు అధిక ధరలకు నిరసనగా యీ రోజు యీ కోర్కెల దినం జరిపారు.

విజయవాడలోని ప్రభుత్వ కళాశాల, కె.బి.ఎన్. కళాశాల, మాంటిస్సోరి, మెరిస్టెల్లా స్త్రీల కళాశాల విద్యార్థులతోపాటు జి. యం. హైస్. స్కూలు, టి. ఆర్. హైస్కూలు, ఎస్. కె. పి. వి. హైస్. స్కూళ్ళు రెండు, సి. వి. ఆర్. హైస్కూలు, మాంటిస్సోరి హైస్కూలు, బిషప్ అజరయ్య హైస్కూలు, మొగల్రాజపురం మున్సిపల్ హైస్కూలు, ఎ.కె.టి.పి. హైస్కూలు విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు.

వి. బి. యం కళాశాల, శాతవాహన కళాశాల యాజమాన్యాలు నిన్ననే శెలవు ప్రకటించాయి.

ప్రభుత్వ కళాశాల, కె. బి. ఎన్. కళాశాలవద్ద కొందరు సంఘ వ్యతిరేక శక్తులు సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు విఫలయత్నం చేశాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలవద్ద పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జి చేశారు.

వండిన ఆహారాన్ని నిలవచేసే ఫ్లాస్క్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

రిఫ్రిజిరేటర్ అవసరం లేకుండాను, ఆహారాన్ని నిలవచేసే రసాయనాలు కలపకుండా, వండిన ఆహారాన్ని మూడు రోజుల వరకు పాడై పోకుండా అట్టే వుంచేందుకు వీలుగా రీజినల్ రీసెర్చి లేబరేటరీ (భువనేశ్వర్) ఒక ఫ్లాస్క్‌ను తయారు చేసింది.

ఆహారాన్ని మొదట ఆవిరిపై స్టెరిలైజు చేసి ఫ్లాస్కులో ఆవిరిని కండెన్సుచెయ్యడం ద్వారా ఆహారాన్ని నిలవచేసే సూత్రం ప్రాతిపదికపై యీ ఫ్లాస్క్ రూపొందించబడింది. దూర ప్రయాణాలలో వండిన ఆహారం పాడై పోకుండా, భద్రపరచి తీసుకు వెళ్ళడానికి యీ ఫ్లాస్క్ వినియోగపడుతుంది.

ఈ ఫ్లాస్క్ ఉత్పత్తికి రు. 25/- ఖర్చు అవుతుంది.

సమైక్య పోరాటానికి సన్నాహాలు

కళ్యాణసుందరం వెల్లడి

మద్రాసు, సెప్టెంబరు 20

అరికడరలు దొంగ నిల్వలకు వ్యతిరేకంగా సమైక్య పోరాటం సాగించేందుకు అన్నా డి. ఎం. కె. నాయకులు శ్రీ ఎం. జి. రామచంద్రన్‌లో సహా అన్ని పార్టీలనూ సంప్రదిస్తామని తమిళనాడు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీఎం. కళ్యాణ్ సుందరం నేడిక్కడ ప్రకటించారు.

ఈ వారంలోనే సంప్రతింపులు సాగించగలమన్నారు గత రెండురోజుల పోరాటంలో అరెస్టయిన 4672 మంది కమ్యూనిస్టు కార్యకర్తలనువిడుదల చేయాలనీ వారిపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

పోరాటం తదుపరి దశలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిన్న 3,999 మందిని, నేడు 833 మందిని అరెస్టు చేశామని పోలీసు కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

తంజావూరు జిల్లాలో ఎక్కువ అరెస్టులు జరిగాయి

దొంగ నిల్వలు, ఆహార ధాన్యాల అక్రమ రవాణాను నిరోధించే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని కళ్యాణసుందరం స్పష్టం చేశారు.

బాష్పవాయు ప్రయోగం

రత్నాపురం, సెప్టెంబరు 20

ఇక్కడి పోలీస్‌స్టేషన్‌పై సోమవారం రాత్రి దాడిచేసిన గుంపుపై పోలీసు బాష్పవాయు ప్రయోగం చేశారు.

స్థానిక చిల్లర వ్యాపారులు యిక్కడ సభ జరిపిన అనంతరం అక్కడి వారంతా పోలీస్ స్టేషన్‌ను చుట్టుముట్టి రాళ్లుదువ్వారు. అవినీతి కేసులుఉన్న ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. (ఒక వ్యాపారుండి నిన్న రు. 1000 లంచం తీసుకున్నారన్న ఆరోపణపై నిన్న ఒక కానిస్టేబుల్‌ను అరెస్టు చేశారు. సబ్ ఇన్‌స్పెక్టరును సస్పెండు చేశారు.)

సంక్షేమ హాస్టళ్ళ రద్దుపై శ్రీ తమ్మారెడ్డి విమర్శ

హైద్రాబాదు, సెప్టెంబరు 20

సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను మూసివేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని గర్హిస్తూ, అహార ధాన్యాలధరలు పెరిగాయన్న సాకుతో హాస్టళ్ళను నిర్వహించడం సాధ్యం కాదని ప్రభుత్వం చెప్పడం షెడ్యూల్ కులాల, జాతుల విద్యార్థులకు విద్యాసౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యతను విస్మరించడమే కాగలదని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడొక ప్రకటనలో విమర్శించారు.

ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు మూసివేసిన ఫలితంగా నేలాదిమంది వెనకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించే సౌకర్యాన్ని కోల్పోతారని ఆయన అన్నారు.

హైస్కూళ్ళలో హాస్టళ్ళలో కూడా పరిస్థితి ఏమీ బాగాలేదని అక్కడి విద్యార్థులకు బోర్డింగ్ లాడ్జింగ్ ఖర్చులకు తలసి నెలకు రు. 40 మాత్రమే యిస్తున్నారని, ఆ మొత్తంతో చదువు,కొనసాగించడం మానవ మాత్రులకు సాధ్యమయ్యే పనికాదని విమర్శించారు.

విద్యార్థులతోపాటు విద్యార్థినుల స్కాలర్‌షిప్పుల మొత్తాలను ప్రభుత్వం ఎందుకు పెంచలేదో. తమకు బోర వడటంలేదని విద్యార్థినులు విద్యార్థులకంటే తక్కువ తినాలని ప్రభుత్వం అనుకుంటున్నదేమో అని ఆయన అన్నారు.

హాస్టల్ విద్యార్థుల సౌకర్యాలపట్ల శ్రద్ధ వహించేవారే లేరని, నగరంలోని హాస్టళ్ళకు నీటి, విద్యుత్ సౌకర్యాలు బంద్ చేశారని హాస్టళ్ళలో వాచ్ మెన్ లు అసలేలేరని ఈనాడు నగరంలోని హాస్టళ్ళు బిచ్చగాళ్ళు నివసించే దిక్కూ దివాణం లేని దర్మసత్రాల్లా తయారయ్యాయనీ శ్రీ తమ్మారెడ్డి నిశితంగా విమర్శించారు.

ప్రభుత్వ అలక్ష్యం వేలాది వెనుకబడిన తరగతుల విద్యార్థుల చదువుపై తీవ్రమైన దుష్ప్రభావాన్ని కలిగిస్తుందని హెచ్చరిస్తూ సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవలసిందిగా ప్రదేశ్ కమ్యూ

(మిగతా 3 వ పేజీలో)

రేషన్ కార్డులపై కంట్రోలు వస్త్రాలు

కేంద్ర వాణిజ్యమంత్రి చటోపాధ్యాయ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

అదాయం గ్రూపులనుబట్టిరేషన్‌కార్డులపై కంట్రోలు వస్త్రాల సంపిణీ ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ నేడిక్కడ తెలియజేశారు.

ఢిల్లీ స్టేట్ క్లాత్ రిటైలర్స్ బోర్డు ఏర్పాటు చేసిన అఖిలభారత క్లాత్ రిటైలర్స్ సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విషయం వెల్లడి చేశారు.

ఇప్పుడు అమలులోవున్న చౌకదుకాణాల ద్వారా సంపిణీ పద్ధతి సంతృప్తికరంగా వున్నప్పటికీ, గ్రామీణ ప్రజలకు, చిన్న పట్టణాలలోని తక్కువ ఆదాయం గ్రూపులవారికి ప్రయోజనం కలగటం లేదని పిర్యాదులున్నట్లు ఆయన చెప్పారు.

ఈ విషయమై కేంద్రం యిటీవల రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరిపిందని, అవి తగిన చర్యలు తీసుకుంటున్నాయని ఆయన అన్నారు.

ప్రభుత్వం కంట్రోలు వస్త్రాల సంపిణీ పద్ధతినుండి తమను మినహాయించినందున, తమనుగురించి వ్యాపారాలలో నష్టం వస్తుందన్న రిటైల్ వర్తకుల కోర్కెను ప్రస్తావిస్తూ, దేశంలోని వస్త్రాల ఉత్పత్తిలో 10 శాతంమాత్రమే కంట్రోలు వస్త్రాలుగా పరిణమనలోనికి తీసుకున్నట్లు శ్రీ చటోపాధ్యాయ చెప్పారు.

90 శాతం నూలు వస్త్రాలు, ఉలెన్ వస్తువులు ప్రయివేటురంగ మార్గాలలోనే సంపిణీకి వదిలినట్లు పేర్కొన్నారు.

శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తి వినియోగం

భారత్ పునరుద్ఘాటన

వియన్నా, సెప్టెంబరు 20

అన్నిరకాల అణ్వాయుధాల విస్తరణను వ్యతిరేకిస్తూనే శాంతియుత ప్రయోజనాలకై అణు సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధిపరచే విధానాన్ని అనుసరిస్తామని భారత్ మరొక్క యికడ ప్రకటించింది.

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ 18 వ సమావేశంలో భారతీయ ప్రతినిధివర్గ నాయకుడు, అణుశక్తి కమిషన్ అధ్యక్షులు డాక్టర్ హెచ్. యన్. సేఠ్నా ప్రసంగిస్తూ ఇటీవల నిర్వహించిన భూగర్భ అణు ప్రేలుడు యీ విధానంలో భాగమేనని అన్నారు.

సెప్టెంబర్ 16 న ప్రారంభమయిన యీ సమావేశం నెల రోజులపాటు జరుగుతుంది.

శాంతియుత ప్రయోజనాలకై భారతదేశం నిర్వహించిన పరీక్షను గట్టిగా సమర్థిస్తూ దానిని అణ్వస్త్ర నిరోధక ఒప్పందానికి నిరర్థకంగాచిత్రీకరించడం అసమర్థనీయమని డాక్టర్ సేఠ్నా చెప్పారు. వాతావరణంలో చైనా జరిపిన అణ్వస్త్ర పరీక్షలను బహిరంగంగా హర్షించిన దేశం దాయులే యీ విధంగా అడ్డుకోవటం ఆశ్చర్యకరంగా వుందని పేర్కొన్నారు.

అణ్వాయుధాభివృద్ధికి అణుశక్తిని వినియోగించేందుకు భారతదేశం పరిశోధనలను, ప్రయోగాలను కొనసాగిస్తుందని సేఠ్నా స్పష్టం చేశారు.

గెరాల్డు ఫోర్డుతో స్వరణ్ సింగ్ చర్చలు

వాషింగ్టన్, సెప్టెంబరు 20

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న యికడ అమెరికా అధ్యక్షులు గెరాల్డ్ ఫోర్డుతో చర్చలు జరిపారు.

శ్రీ స్వరణ్‌సింగ్, భారత్ - అమెరికా సంబంధాలను మెరుగుపరుచు కోవటంపై గెరాల్డు ఫోర్డు,అమెరికా విదేశాంగశాఖమంత్రి హెన్రీ కిసింగర్‌లతో చర్చలు జరిపారు.

రెండు దేశాల సమస్యలపైనా, అంతర్జాతీయ పరిస్థితులపైనా 45 నిమిషాలపాటు ఫోర్డ్‌తో స్వరణ్‌సింగ్ చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో భారత రాయబారి శ్రీ కౌల్ కూడా పాల్గొన్నారు.

చర్చలలో రాజకీయ, ఆర్థిక సమస్యలు కూడ ప్రస్తావనకు వచ్చాయని శ్రీ స్వరణ్ సింగ్ చర్చల అనంతరం విలేకరులకు చెప్పారు. సమస్యలపై పోర్డ్ అనుసరించిన అనుకూలసహాయవైఖరితో సంతృప్తి చెందానన్నారు.

ఉపఖండ దేశాల మధ్య సమస్యలను ద్విపక్ష సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకున్న ధోరణిని పోర్డ్ అభినందించారని శ్రీ సింగ్ అన్నారు. ఉపఖండంలో సుస్థిర పరిస్థితుల ఏర్పాటుపై భారత్-అమెరికాల వైఖరిలలో సారూప్యత వుందన్నారు.

భారతకు ఆహార పదార్థాల సరఫరాపై చర్చలు జరిగాయి అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ యీ సమస్యపై నిర్దిష్టమైన చర్చలు జరగలేదన్నారు.

సి. ఐ. ఎ. రహస్య కార్యకలాపాలు చర్చలలో ప్రస్తావనకు రాలేదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సింగ్ అన్నారుచర్చలలోభారత్-అమెరికావాణిజ్యం విస్తృతం చేసుకునే సమస్యకూడ ప్రస్తావించబడిందన్నారు.

యీ చర్చలు జరుగుతున్న సమయంలోనే పాకిస్తాన్‌కు ఇరాన్ 10 హెలికాప్టర్లు యివ్వటాన్ని అమెరికా అంగీకరించిందని అధికారులు వెల్లడించారు.

అదే సమయంలో విదేశాంగశాఖ సహాయ మంత్రి అల్ఫ్రెడ్ ఎఫర్టన్ సెనెట్ విదేశ సంబంధాలకమిటీ సమావేశంలో మాట్లాడుతూ పాకిస్తాన్, ఇరాన్‌లతో అమెరికాకు మంచి సంబంధాలున్నాయని, అటువంటిసమయంలో దుణంగా హెలికాప్టర్లను యివ్వటానికి అభ్యంతరం చెప్పవలసిన అవసరం లేదని అన్నారు.

అమెరికా సరఫరా చేసిన హెలికాప్టర్లను ఇరాన్ అందచేయటానికి గల కారణాలను వివరిస్తూ,భుట్టో ప్రభుత్వం కూలద్రోయబడే ప్రమాదం ఏర్పడ్డటికి అంతరంగిక భద్రత యీ సమస్యలో యిమిడివుందని చెప్పాడు.

రక్షణ శాఖ ఉపమంత్రి జాన్సోవోయిస్ మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ఇరాన్ బలం చాలా పెరిగిపోయిందన్నారు.

భారత్ ఉపగ్రహ ప్రయోగానికి సన్నాహం

మ

విశాలాంధ్ర

1974 సెప్టెంబరు 21 శనివారం

క్రూర నిర్బంధ విధానం

హింసా చర్యలకు పాల్పడినట్లు ఆరోపించబడి పళ్ళతరబడి జైళ్ళలో మగ్గిపోతున్న ఉగ్రవాద రాజకీయాలు చేబట్టిన యువకులు వేలసంఖ్యలో మన దేశంలో వున్నారు. నిర్దిష్టమైన అభియోగాలంటూ పెట్టిన సుప్రసిద్ధ విచారణ కాల నిర్ణయం లేకుండా అలా సాగుతూనే వుండగా అనలు ఏ కారణం లేకుండా నిర్బంధంలో పెట్టిన వారిపై కనీసం లాంఛన ప్రాయమైన అభియోగాలైనా పేర్కొనకుండా అలా వారిని జైళ్ళలో పెట్టి హింసించడం జరుగుతోంది. దానికి తోడు జైళ్ళలోవున్న డిటెన్యూలు, విచారణ సాగుతున్న కేసుల్లోని ముద్దాయిలు అందరి పరిస్థితి దారుణంగా వున్నట్లు యిదివరకు వార్తలు వెలువడ్డాయి. కనీస మానవతా దృక్పథం లోపించిన జైలు, పోలీసుశాఖల నిరంకుశ ప్రభువుల చిత్తమే చట్టమైయిష్టారాజ్యంగా చెలామణి అవుతోంది. ఇందుకు నిరసనగా జైళ్ళలో వారు నిరశన దీక్షలు యితర రూపాలలో ఆందోళన చేయడం జరిగింది. వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించి అలాగే వారి పట్ల అధికారులు ప్రవర్తించాలని ఆదేశించవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ భారత కమ్యూనిస్టుపార్టీ యితర ప్రజాతంత్ర పార్టీలు, శక్తులు ఆందోళన చేస్తున్నాయి.

ఈ సమస్యపై ప్రపంచ క్షమాదానసంస్థ (ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్) తాజాగా ప్రచురించిన నివేదికలో భారతదేశంలో ఈ ఖైదీల పరిస్థితిపట్ల ఆందోళన వెల్లడించింది. అందులో నిర్బంధింపబడిన వారిసంఖ్య విషయమై భారత ప్రభుత్వం తరఫున యిప్పుడు లేవదీస్తున్న వివాదాన్ని అటుంచి ఈ ఖైదీలపట్ల జైలు అధికారుల ప్రవర్తన విషయంలో మన దేశంలోని ప్రజాతంత్రవాదులు. పార్టీలు, పార్లమెంటు సభ్యులు యిదివరలో చేసిన విమర్శలే ఈ నివేదికలోకూడా పునరుద్ఘాటింపబడ్డవన్నది గమనార్హం. కాలంచెల్లిన జైలుశాలనా వ్యవస్థలో రావలసిన సంస్కరణలు, రాజకీయ ఖైదీలపట్ల అనుసరించవలసిన వైఖరి మొదలైన అంశాలపై చర్చకు యీ సమస్య దారితీసింది.

మావో సిద్ధాంతాల ప్రేరణతో మన దేశంలోని పరిస్థితులపై అవాస్తవికమైన అవగాహనతో ఉగ్రవాదులు తప్పుడు నినాదాలు, ఎత్తుగడలు అవలంభించి ప్రజాతంత్ర ఉద్యమ పురోగతికి హానికల్గించిన వాస్తవాన్ని కమ్యూనిస్టు పార్టీ స్పష్టంగా పేర్కొంటోంది. అక్కడక్కడ గాయుధ పోరాటం అంటూ మొదలుపెట్టి అది విఫలమై అందుకు ప్రతిగా ప్రభుత్వం వైపునుండి తీవ్రతరమైన క్రూరనిర్బంధ విధానాలకే వారి ఎత్తుగడలు దారితీశాయి. అనుభవం మీదనే ఆత్మపరిశీలన మీదనే వారు వాస్తవ పరిస్థితిని గ్రహించి తమ పొరపాటు అవగాహనను విడిచిపెట్టగలరనే విశ్వాసంతోనే ఈ సమస్యను రాజకీయ, సిద్ధాంత సమస్యగా చూడాలని, పోలీసులు, జైళ్ళు, శిక్షాస్మృతితో పరిష్కారమయ్యేది కాదని కమ్యూనిస్టుపార్టి అంతే స్పష్టంగా చెబుతూ వచ్చింది. ఇప్పటికే తమ విధానాలపై ఉగ్రవాదులు కొంత పునరాలోచన మొదలై ఈ క్రమంలో జైళ్ళలోను, బయటావున్న వారిలో తీవ్ర చర్చలు, వివాదాలు జరుగుతున్న విషయం కూడా ఈ సందర్భంగా గుర్తించుకోవడం అవసరం.

సరిగ్గా యీ సమయంలోనే ప్రభుత్వం ఈ సమస్య రాజకీయ స్వభావాన్ని విస్మరించి దీని పరిష్కారాన్ని నిరంకుశాధికారులకు వదలివేయడం గర్హనీయం. డిటెన్యూలు, ఘర్షణలనే కాల్పుమ్మకపథలతో, హత్యలు, విచారణ పేరుతో నిరంతర నిర్బంధం, జైళ్ళలోని ఖైదీలపట్ల అనుసరిస్తున్న అమానుష, కక్షాపూరిత, అనాగరిక పద్ధతులతో తప్పుదారిన పోతున్న ఈ యువకులు భారతదేశ పౌరులనే ప్రాథమిక వాస్తవాన్ని కూడా కాలరాచి ప్రభుత్వ యంత్రాంగం విశృంఖలంగా ప్రవర్తిస్తున్నది. డిటెన్యూలకు, ఖైదీలకునుకూడా ప్రాథమిక హక్కులుంటాయన్న విషయాన్ని యిటీవల సుప్రీంకోర్టు ఒక తీర్పులో గుర్తుచేయవలసినంత నిరంకుశంగా వారిపట్ల అధికారుల ప్రవర్తనవుందంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఇప్పటికైనా యీ సమస్యను రాజకీయ సమస్యగా గుర్తించి అంగుళకనుగుణ్యమైన పద్ధతుల్లో పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటాయా అనేదే ప్రశ్న.

ప్రెస్ కార్మికులకు కనీస వేతనాలు

తూ. గో. జిల్లా వర్కర్స్ యూనియన్ డిమాండ్

రాజమండ్రి, సెప్టెంబరు 17

ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను ప్రెస్ కార్మికులకు వెంటనే అమలు పరచాలని తూర్పు గోదావరిజిల్లా ప్రెస్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం కోరింది.

శ్రీ సుదళ కృష్ణమూర్తి అధ్యక్షతన సెప్టెంబరు 18 వ తేదీన కార్యవర్గ సమావేశం పైవేదన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కనీస వేతనాల అమలు, ప్రెస్ కార్మికుల యూనియన్లపై నమోదులో శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి, శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీలంక వేదశాస్త్రావు తదితరులు ప్రసంగించారు.

సమావేశం ప్రారంభంలో మరిశెట్టి నాగేశ్వరరావు, ముకపాక అప్పారావుల మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీమతి గాంధీతో చోగ్యాల్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

ప్రధాని శ్రీమతి గాంధీ, సిక్కిం చోగ్యాల్ వెడెక్కడ జరగబోయే చర్చించారు.

సాయంత్రం చోగ్యాల్ ఆమె కార్యాలయానికి వచ్చి కలుసుకున్నారు. "సరదా గాహనా, సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని అధికార ప్రతినిధి చెప్పారు.

సమావేశానంతరం చోగ్యాల్ విలేకరులకు ఏమీ చెప్పలేదు. అధికారిక మైనదేమన్నా చెప్తారా? అని ప్రశ్నించగా "అధికారులకు మించి అధికారంగా చెప్పేదే ముంటుంది" అని తన కార్యదర్శి కె. పి. చూశారు. ప్రధానితో సమావేశంపై సిక్కిం రాజకీయ అధికారి గురోబదన్‌సింగ్ ప్రకటన చేయగలన్నారు.

ఉదయం భారత విదేశాంగ కార్యదర్శి కేవల్‌సింగ్‌ను చోగ్యాల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

గుంతకల్లులో ప్రదర్శన

గుంతకల్లు, సెప్టెంబర్ 18

ప్రభుత్వ ప్రకటన వ్యతిరేక నినాదాలతో వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన గుంతకల్లులో యీ నెల 4 వ తేదీన ప్రదర్శన జరిగింది.

దొంగ నిల్వలను వెలికి తీయాలని, నైతిక కార్మికులపై మగాడాలించు చర్యలను ఉపసంహరించుకోవాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

ప్రదర్శనకు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ బి. టి. పకీరప్ప, పట్టణ సమితి కార్యదర్శి శ్రీ కె. బి. సురేష్‌లు నాయకత్వం వహించారు. ప్రదర్శన అనంతరం బహిరంగసభ జరిగింది.

యువజనసంఘ సమావేశం

గుంతకల్ యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం శ్రీ కె. నారాయణ అధ్యక్షతన జరిగింది.

దొంగనిల్వల వెలికితీత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశంలో జిల్లా యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి శ్రీ సురేష్ ప్రసంగిస్తూ కోరారు.

అమృతరావ్ బృందం రాజకీయ బలాలి ప్రదర్శించింది.

బంకు యజమానుల సంఘం వూరేగింపు

రోడ్ల ప్రక్కన వున్న బంకు అంగళ్ళను (సిగరెట్ షాపులు) యీ నెల 8 వ తేదీన మున్సిపాలిటీ వారు పీకి వేయటాన్ని నిరసిస్తూ బంకు యజమానులు 80 మంది శ్రీ సురేష్ నాయకత్వాన ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన అనంతరం పోలీసు ఇన్‌స్పెక్టరుకు మెమొరాండం యివ్వటం జరిగింది. తర్వాత శ్రీ సురేష్ అధ్యక్షునిగా, ఇక్బన్న ఉపాధ్యక్షునిగా యస్. ప్రదాకర రావు, ప్రతినిధిగా వెంకటేష్ యాదవ్‌తో పాటు మరికొందరు గెలుపొందారు.

ఎన్నికల అనంతరం 11 వ తేదీన జరిగిన విద్యార్థి సమావేశానికి శ్రీ సూర్య నందనరావు అధ్యక్షత వహించాడు.

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ మెకలయ్య సమావేశంలో ప్రసంగిస్తూ అదిక ధరల వ్యతిరేక పోరాటంలో విద్యార్థులు కలసి రావాలని కోరారు.

యువజన, విద్యార్థి కార్యకర్తల సమావేశం

యువజన, విద్యార్థి కార్యకర్తల సమావేశం 18 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో శ్రీ రామరాజు అధ్యక్షతన జరిగింది.

20 వ తేదీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం నిర్ణయించింది. సమావేశం ప్రారంభంలో మద్దూరు వంశీధర్ రావు విజయలక్ష్మి మృతికి సంతాపం ప్రకటించారు.

విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థుల గెలుపు

నెల్లూరు, సెప్టెంబరు 18

నెల్లూరు కామినేని అదికేశవయ్య గవర్నమెంటు జూనియర్ కాలేజీ విద్యార్థి యూనియన్‌కు జరిగిన ఎన్నికల్లో విద్యార్థి ఫెడరేషన్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు.

కాలేజీ యూనియన్ అధ్యక్షులుగా యస్. సూర్యనందనరావు, కార్యదర్శిగా రాజశేఖర్, ఉపాధ్యక్షునిగా యం. ప్రభాకర రావు, ప్రతినిధిగా వెంకటేష్ యాదవ్‌తో పాటు మరికొందరు గెలుపొందారు.

ఎన్నికల అనంతరం 11 వ తేదీన జరిగిన విద్యార్థి సమావేశానికి శ్రీ సూర్య నందనరావు అధ్యక్షత వహించాడు.

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ మెకలయ్య సమావేశంలో ప్రసంగిస్తూ అదిక ధరల వ్యతిరేక పోరాటంలో విద్యార్థులు కలసి రావాలని కోరారు.

యువజన, విద్యార్థి కార్యకర్తల సమావేశం

యువజన, విద్యార్థి కార్యకర్తల సమావేశం 18 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో శ్రీ రామరాజు అధ్యక్షతన జరిగింది.

20 వ తేదీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం నిర్ణయించింది. సమావేశం ప్రారంభంలో మద్దూరు వంశీధర్ రావు విజయలక్ష్మి మృతికి సంతాపం ప్రకటించారు.

నెలూరు నూనెమిలు కార్మికుల విజయం

నెల్లూరు, సెప్టెంబరు 17

నెల్లూరు పట్టణంలో వెంకటేశ్వర, పరమేశ్వర నూనె మిల్లులలో పనిచేస్తున్న కార్మికులు వేతనాల పెంపుదలకై చేసిన ఆందోళనలో విజయం సాధించారు.

వేతనాలు పెంచాలని కోరుతూ యీనెల 12 వ తేదీన కార్మికులు సమ్మె ప్రారంభించినప్పటి నుండి యజమానులు కార్మికులకు వచ్చిన కార్మికులతో పనిచేయించటం వల్ల, బాటిపై ఆధారపడి బతికే అనేకమంది నష్టపోయారు. అంతకు ముందు రాత్రి ప్రసారించిన శ్రీనివాస బంకునుండి జయబకు గెంటి బంకును ధ్వంసం చేశారు.

ఆళగడ్డలో వర్షాభావం ప్రజల కడగండ్లు

ఆళ్ళగడ్డ, సెప్టెంబరు 18

కర్నూలుజిల్లా, ఆళ్ళగడ్డ తాలూకాలో వారం రోజులుగా ఎర్రకిన వర్షాభావంవల్ల చెరువు అడుగు వీరు రాలేదు. దాదాపు అరువేల ఎకరాల్లో వరినాట్లు వేయలేదు. అక్కడక్కడ వేసిన కొద్దిపరకు వరి ఎండిపోయింది. కాలూకాలో కె.సి. కెనాల్ ఉగుపభాగాన వుండటంవల్ల 16 వ నెంబరు లాకు కు దిగువ భాగాన వున్న గ్రామాలలో సరిగా పరినాట్లువడలేదు. మెట్టగ్రామాల్లో అరిక, కంది, చెడుశనగ, కొర్ర, వంటలు (30 వేల ఎకరాలు) విస్తీర్ణములో పూర్తిగా దెబ్బ తిన్నాయి. దాదాపు క్రింద మిరపనాట్లు (ముదురు అదును) దెబ్బతిన్నాయి.

స్టేటు బ్యాంకు, ల్యాండు మార్టగేజి బ్యాంకు, సహకార సంఘాలు, అప్పులు ఈ సం॥ జూన్ వసూళ్ళు చేయకున్నాయి. జూన్ 30వ తేదీ లోపల చెల్లిస్తే, అసరాధవడ్డీ రాయితీ వస్తుందనే ప్రభుత్వ ప్రకటన వల్ల ఎక్కువ భాగం రైతులు, సంపాయితి సమితుల బకాయిలు, పెద్ద మొత్తంలోనే వసూలైనాయి.

అప్పులు చేసి, మధ్యంతరగతి, కౌలాంగానికి వ్యవసాయ పనులను తప్పులేదు. అప్పుల భారం కడగండ్లకు. పెట్రోలుధర పరాయణ ఎరువుల ధరలు పెరిగిపోయినవి. ఎరువుల సంపాదించిన భూస్వాములు, ధనిక రైతులు, గ్రామ పెత్తందార్లు, వాటిని తిరిగి బోనుకు వడ్డీలకే అమ్మివేయటం, వాసుకూడా ఇతర కాలూకాలకు దొంగ రవాణా విధిగా చేసినారు.

పేద మధ్యతరగతి వర్గాల్లో 100 కి 10 కుటుంబాలు పస్తుంటున్నాయి. ఆహార ధాన్యాలు చుక్కలంటుకున్నాయి. తొన్నలు బస్తా 15 రు. 114 అక, బియ్యం రు. 280/- కంటి జేబులు కె. 4. రు. 4/- అమ్ముడవుతున్నాయి.

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ చౌక డిపోల ద్వారా గ్రామాలకు సప్లయి అవుతున్న బియ్యం దాదాపు కూన్నట్లు. కాలూకాకు ఇవ్వవలసిన బియ్యపు కోటా ఆగస్టు నెలలో 401 బస్తాలు మాత్రం. ఇందులో ఆళ్ళగడ్డ టౌనుకు 826 బస్తాలు, 12 పెద్ద గ్రామాలకు కలిపి 76 బస్తాలు మాత్రం. పంచుకోవటానికి గ్రామాలకు బియ్యం కోటా అసలే లేదు.

వ్యవసాయ కార్మికులకు పనులు లేవు. ముందుముందు వర్షాలు వచ్చినప్పటికి ముందుగా పంటలు దెబ్బతిన్నందువల్ల దొరికే పనులు నాలుగు నెలలదాకావుండవు. ఇప్పటికే 100కి 10 మంది పేద ప్రజలు పస్తులుంటున్నారు. పేద ప్రజల బాధలు దినదినం పెరిగి వారి జీవితాలు దుర్భరమవుతున్నాయి.

కాబట్టి ప్రభుత్వం వెంటనే కదిలి గత సంగతం పూర్తిగా తిరగబోయిన కనువు పనులను వెంటనే ప్రారంభించటం, కాలూకాకు ఆహార ధాన్యాలు సప్లయి కోటాను పెంచటం, ప్రతిగ్రామంలో చౌక డిపోలకు బియ్యం, తొన్నలు అందచేయటం, సిల్లమల పోరెస్టులో పుల్లరి తీసివేయడం, రైతాంగానికి పరిహారం అప్పులిచ్చి వ్యవసాయ సహాయం తర్వాతనే సత్వరం చేపట్టి రైతులకు ఆదుకోవాలని విజ్ఞప్తి.

రైతులకు యూనియన్ బ్యాంకు రుణాలు

ఒంగోలు, సెప్టెంబరు 18

ఒంగోలు తాలూకా కారుమూరివారిపాలెం పేద రైతులకు యూనియన్ బ్యాంక్ యీనెల 14 వ తేదీన వ్యవసాయ రుణాలను యిచ్చింది.

ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో కలెక్టర్ పి. ఎ. శ్రీ సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు. డి.ఆర్.డి.ఎ శ్రీ ఎ.సి. ప్రభాకర్ ప్రసంగించారు. తాసిల్దార్ హాజరయ్యారు.

రుణాలపై దుమ్మాన్ని పెట్టిన 82 మంది హరిజనులు ఆర్థికంగా వెనుకబడినవారు, కనీసం మొత్తం రు. 500 అరకి అందరికి కలసి రు. 50 వేలమేరకు రుణాలు ప్రకటనను గత పద్ధతి పద్ధతిపై యివ్వటం జరిగింది. ఈ రుణాలపై 4 శాతం వడ్డీనే వసూలు చేస్తారు.

శ్రీ డి. సుబ్బరాయుడు అధ్యక్షోపన్యాసం యిస్తూ వెనుకబడిన జిల్లాలో యూనియన్ బ్యాంక్ చేస్తున్న సేవలను ప్రత్యేకంగా బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీ కె. వీరయ్య కొనియాడి ప్రశంసించారు.

బ్రాంచి కార్యకలాపాలను శ్రీ కె. వీరయ్య వివరిస్తూ 150 గ్రామాలలో 4000 మంది దరఖాస్తుదారులకు రు. 1.60 కోట్ల వ్యవసాయ రుణాలివ్వటం జరిగిందన్నారు. బలహీన వర్గాలకిచ్చే బ్యాంకు రుణాలను సరంగా విస్తృతం చేయటం జరుగుతుందని, అయితే రైతులు సకాలంలో రుణాలను తిరిగిచెల్లించి బ్యాంకుతో సహకరించాలని కోరారు.

బ్యాంక్ నిధులిచ్చి ఒకరైన శ్రీ కె. సుబ్బారావు, మేనేజర్ వెంకటరామయ్య, గూడూరికోటయ్య తదితరులు ప్రసంగించారు.

దరఖాస్తుదార్లకు రుణాలను శ్రీ పి. వి. ప్రకాశ్ అందజేశారు.

ఆస్పత్రిలో స్మగ్లర్ బకియా నిర్బంధం

కోయంబాయి, సెప్టెంబరు 20

అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయబడిన ప్రముఖ స్మగ్లర్ కింగ్ సుకార్ నారన్ బకియా ను దక్షిణ కోయంబాయి ప్రైవేట్ నర్సింగ్ హోం లోనే వుంచాలని పౌర పోలీసులకు నిన్న నిర్ణయించారు.

ఆయన హృద్రోగానికి చికిత్స పొందుతున్నాడు. ఆయనను అక్కడినుండి తీసుకు వెళ్ళవలసి వస్తే ఆయన ఆరోగ్యానికి హాని వచ్చిందని అధికార వర్గాలు తెలిపాయి.

పూనా సమీపంలోని ఎరవాడ జైలు ఆస్పత్రికి అతనిని తరలించాలని పోలీసుల ప్రయత్నం. కాని వాళ్ళకు ఆయన అంత దూరం ప్రయాణం చేయలేకపోయాడు. వైద్య సలహా తీసుకొని ఏమైనా అయినను అక్కడి నుండి తరలించటం జరుగుతుందని అధికారులు తెలిపారు.

గతంలో ఒక స్మగ్లింగ్ కేసులో బకియా బ్యాంగలూరులోని మరో నర్సింగ్‌హోంలో అరెస్టు చేయబడి సుమారు 60 వేల రూపాయల మీద పరువుదల చేయబడ్డాడు. ఆ కేసు ఎత్తివేయబడింది.

ఈ కేసు యూసుపత్పరం నవాబుచేయబడింది. యీ కేసుకుచెందిన దొంగబంగారం బకియాకు చెందినదని యీ కేసుకు చెందిన వారిలో 12 మంది స్టేట్‌మెంటు యిచ్చారు.

ఒక కార్డు యూజిస్టు జా॥ కె. కె. దాదే బకియా పరిస్థితి బాగా నే వుందని, అయితే 15 కిలో మీటర్లకు మించి ప్రయాణం చేయటం మంచిది కాదని యు. ఎస్, ఐ. కి చెప్పారు.

మరో ముగ్గురు స్మగ్లర్ అరెస్టు

సుకార్‌నారన్ బకియా గ్యాంగులోని సభ్యులుగా చెప్పబడుతున్న మరో ముగ్గురు ప్రముఖస్మగ్లర్లు భానాల్చ్, లలీలాల్ బకియా అల్లాల్చ్‌లను అంతరంగిక భద్రతా చట్టం క్రింద యీ నెల 18 న అరెస్టు చేశారు.

కొల్చా దామన్‌లో అరెస్టు చేయబడగా, బలోదాలో వ్యక్తిగత పూచీ మీద కస్టడీ అదికారులచే విడుదల చేయబడిన నాలిక తిరిగి అక్కడికే అరెస్టు చేయబడ్డారు.

గుజరాత్ పోలీసుల విజ్ఞప్తిపై అల్లా కాల్చిన నిన్న బొంబాయిలో అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

అంతరంగికభద్రత చట్టంక్రింద దక్షిణ గుజరాత్‌లో మరికొందరు ప్రముఖ స్మగ్లర్లను అరెస్టు చేసేందుకు పోలీసులు సాగిస్తున్న గాలింపులో ఎలాంటి మెరుగులేదని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. ఎం. నంద్ నిన్న తెలిపారు.

అయితే బారెంతోకాలం పోలీసులనుండి తప్పించుకోలేరని ఆయన అన్నారు.

ప్రారంభం మాత్రమే

వివిధ ప్రాంతాలలో ప్రముఖ స్మగ్లర్లను అరెస్టు చేయటం దేశంలో స్మగ్లింగ్‌ను నిరోధించటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో అది ప్రారంభమేనని అర్థశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నిన్న యిక్కడ అన్నారు.

ఆయన పెరెవిసన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ స్మగ్లింగ్ అనేది వేల సంఖ్యలో ఉద్యోగులతో కూడిన ఒక నిర్మాణయుతమైన పరిశ్రమగా తయారైందని, దీనికి సమన్వయాలతో వారికి తీవ్రమైన సంబంధాలున్నాయని అన్నారు.

జాతి అర్థిక జీవితానికి ప్రతిబంధకంగా తయారైన యీ సంఘ విచ్ఛిన్నకర కార్యకలాపాలను రూపుమాపాలన్నారు.

స్మగ్లర్లను నిర్బంధించే కార్యక్రమాన్ని పరిశీలించేందుకు త్వరలోనే పార్లమెంటు సమావేశం తీరంలోని ముఖ్య కస్టమ్స్, కలెక్టరేట్లలో అయన పర్యటిస్తారు.

అందులో బ్రాంబో రేవు అహ్మదాబాద్‌లో పర్యటించి అధికారులతో చర్చిస్తారు.

అయన బొంబాయి, కొచ్చిలలో కూడా పర్యటిస్తారు.

ఆదాయపు పన్ను, కస్టమర్ శాఖలకు కూడా తగిన ఆదేశాలివ్వబడినట్లు శ్రీ గణేశ్ తెలిపారు.

హత్య కేసులో ముస్సబ్ అరెస్టు

మసుకొండ, సెప్టెంబరు 18

గుంటూరుజిల్లా మసుకొండ తాలూకా కొప్పుకొండవాటి గ్రామంలో మేజర్పంచాయితీ ఆఫీసెంట్ శేషాద్రిమజీ హత్య సందర్భంగా గ్రామ ముస్సబ్‌ను అరెస్టుచేశారు.

శేషాద్రిమజీ వ్యవసాయం చేసి పంటలు పండించుకొని వస్తున్నారు. యీ నెల 8 వ తేదీన అకస్మాత్తుగా చనిపోగా మృతదేహం దేనినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఈ కేసును దర్యాప్తు చేస్తున్న మసుకొండ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ గ్రామ ముస్సబ్‌ను, మరికొందరిని అరెస్టు చేశారు.

పేదలకు పట్టాలు

ఈనెల 16 వ తేదీన తాలూకాస్థాయిలో జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య పసుకొండ, వెంకుపాలెం, కనుమలచెర్వు, పెళ్ళవాగు గ్రామాలకు చెందిన పేదలకు ఇండ్లు భూముల పట్టాలను యిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని మసుకొండ తహశీల్దారు శ్రీ తిరుపతి రాయుడు నిర్వహించగా తాలూకాపీడు నిర్వాహి శ్రీ గణేశ్ తెలిపారు.

ఆకలికి, అర్ధవస్త్రులకు 150 లక్షల మంది గురి

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, సెప్టెంబరు 20

పశ్చిమ బెంగాల్‌లో గ్రామీణ ప్రాంతాలలో 1 కోటి 50 లక్షల మంది ఆకలితో, అర్ధవస్త్రులతో అలమటిస్తున్నారు.

వారిలో ఎక్కువ మంది కామగోలు శక్తిలేని లేదా కొద్దిగానున్న భూములు లేని వ్యవసాయ కార్మికులే. దొంగ నిల్వలు, కరువు కారణంగా ఆహార కొరత, అధిక ధరల వల్ల వారు కొట్టు మిట్టాడుతున్నారు.

ఈ జిల్లాలో పరిస్థితిని చక్కదిద్ద ఒక పత్రికా గోష్ఠిలో రాష్ట్ర పునరావాస శాఖ మంత్రి శ్రీ సంతోషంగ్ వివరించాడు.

పునరావాసం కల్పించేందుకై జరిగిన ఉన్నత స్థాయి సమావేశానంతరం ఆయన యీ వివరాలు తెలిపారు.

ఆకలి చావుల సమాచారం, జిల్లా అధికారులను రావలసి వున్నప్పటికి, కొన్ని విశ్వసనీయ వర్గాలద్వారా అందిన సమాచారం బట్టి తిండిలేక, పొట్టకూటికోసం రోపం వల్ల 80 మంది మృతిచెందినట్లు పత్రికాగోష్ఠిలో యిద్దరు మంత్రులు చెల్లడించారు.

పై కారణాలవల్ల, పురులియా జిల్లాలో 40 మంది మృతి చెందినట్లు పౌరసరఫరాల మంత్రి శ్రీ నీలకంఠ మహతో చెప్పగా, అల్పాయి గురి జిల్లాలో అంతకన్న ఎక్కువ మంది మృతి చెందినట్లు ఒక డిప్యూటీ మంత్రి ధేనిస్ లాక్రా అన్నారు.

ఇప్పటికి తీసుకున్న సహాయక చర్యలన్నీ కేంద్రసహాయం లేకుండానే తీసుకోబడ్డాయని అన్న 60 వేల మందికి మాత్రం ఆహారం నిరవధికంగా చేయటం జరిగిందని శ్రీ సంతోష్ రాయ్ తెలిపారు.

"ప్రగతిశీలంగా బీహార్ ఉద్యమం"

పాట్నా, సెప్టెంబరు 20

శాసనసభ రద్దు, తిరిగి ఎన్నికల రద్దుకై జరుగుతున్న ఉద్యమాన్ని తీవ్రతరం చేసి, ప్రగతిశీలమైనదిగా రూపొందించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్, మార్క్సిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీల నాయకులు నిర్ణయించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో రెండు పార్టీల నాయకులు జరిపిన సుదీర్ఘ చర్చల అనంతరం తుదికిన ఒప్పందం వివరాలను మార్క్సిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ సుందరయ్య మీడియా పత్రికలవారికి వివరించారు. ఉద్యమాన్ని తమ పార్టీ వ్యతిరేకించలేదని, దాని లక్ష్యాలను బలపరిచిందని, అయితే ఉద్యమాన్ని నిర్వహిస్తున్న విద్యార్థి కార్యాచరణ కమిటీ, ప్రజా కార్యాచరణ కమిటీలలో పార్టీ చేరదని అన్నారు.

సంప్రతింపుల కమిటీలలో జనసంఘ వున్నందున మార్క్సిస్టుపార్టీ చేరటం లేదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "కాదు" అని సమాధానమిస్తూ ఆందోళనలో చురుకుగా పాల్గొనేందుకు తమ పార్టీ తరఫున ముందు వరుసలు పెట్టటం జరగలేకపోయిందని చెప్పారు.

శాసనసభ రద్దుకై అక్టోబర్ 3 వ తేదీ నుండి జరిగే బంద్ కార్యక్రమాల్లో మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొనటం అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "మా పార్టీ కార్యకర్తలు బంద్‌ను బలపరిచినట్లే" అని అన్నారు.

ఈ సమస్యపై బీహారు మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ శ్రీపాత్రా జోక్యం చేసుకుంటూ సెప్టెంబరు 30, అక్టోబరు 1 వ తేదీల మధ్య బ్లాక్ ఆఫీసుల ఘేరావాలు, అక్టోబరు 2-6 వరకు ఆకలియాత్రం నిర్వహించుకు తమ పార్టీ పిలుపిచ్చిందని చెప్పారు.

"పనిచేయ అంతోగ సత్ధతులను నిర్వహించినంత మాత్రాన విదేశాలున్నట్లుగాదు. మా లక్ష్యం ఒకటే రెండింటి. కార్యక్రమం లక్ష్యం ప్రభుత్వాన్ని కూలద్రోయటమే" అని సుందరయ్య వివరించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో జరిపిన చర్చల్లో మార్క్సిస్టుపార్టీ తరఫున శ్రీ సుందరయ్యతోపాటు ప్రమోదానుగుప్తా, సోషలిస్టుపార్టీ తరఫున శ్రీ మధు దండవతే పాల్గొన్నారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేసి, ప్రగతిశీలమైనదిగా చేసేందుకు స్వంత సిద్ధాంత వైఖరులకు కట్టుబడి వుండూనే తరచుగా సంప్రతింపులు జరపాలని నిర్ణయించినట్లు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

"తీవ్రమైన అవినీతి, మానవిక నిర్బంధ కాండ, అర్థనిమ్నులపై అధారపడి లెజిస్లేచర్ హక్కులను నిరాకరించటం, ప్రధాన్యలనం, నిరుద్యోగం, యువకులలో అసంతృప్తివల్ల ఏర్పడిన బీహార్ రాజకీయ పరిస్థితి చర్చించాం."

"ఈ పూర్వరంగంలో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం బీహార్ శాసనసభ, మంత్రివర్గం పట్ల నిరాశ్రయులు, స్వేచ్ఛా ఎన్నికల ప్రాతిపదికపై నిశ్చయించ ప్రజాతంత్ర వ్యవస్థ నిలబడాలని అభిప్రాయానికి అత్యంత ప్రాధాన్యత నిస్తామని భావించాం."

"అయితే శాంతియుత బీహార్ ఉద్యమం మరింతగా పెరుగాలంటే, దాని లక్ష్యాలను సాధించాలంటే కార్మికులు, రైతులు, అల్పహీన వర్గాల ముఖ్యమైన సాంఘిక-ఆర్థిక సమస్యలు ఉద్యమంలో తగిన రీతిగా ప్రతిబింబించాలని మేము విశ్వసిస్తున్నాం."

"ఈ సందర్భంగా వేతన స్థాయిని, దరఖాస్తులను వ్యతిరేకించి, అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనం సాధనకు కార్మికవర్గ పోరాటాన్ని పటిష్టంచేయాలి. అలాగే చదువుకున్న వ్యతిరేకంగా, మిగులు పంపిణీకి వ్యవసాయ కార్మికులు, రైతుల పోరాటాన్ని తీవ్రం చేయాలి."

"దొంగ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై పోరాడేందుకు, చౌక ధరలకు నిత్యావసర వస్తువుల పంపిణీకి మన ప్రయత్నాన్ని చిత్తశుద్ధితో చేపట్టాలి" అని సంయుక్త ప్రకటన తెలిపింది.

కువాయత్‌కు అమెరికా ఆయుధాల అమ్మకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

అమెరికా నుండి 450 మిలియన్ డాలర్ల (రు. 360 కోట్లు) అయుధాలను కువాయత్ కొనుగోలు చేయనున్నది.

యుద్ధ విమానాలు, అయుధాలను మిసైల్ లతో కూడా ఇవి ఈ కొనుగోలులో వారం రోజుల్లో ఒప్పందం జరగనుంది. యుద్ధ విమానాలు, అయుధాల కొనుగోలు కువాయత్ తనవద్దనుంచుటం వాటిపై పర్యవేక్షణ కంగా అమెరికాకు విజయంగా భావించబడుతుంది.

విశ్వనాథన్‌పై క్రమశిక్షణాచర్య

శ్రీ కరుణానిధి ప్రకట

పశ్చిమ గోదావరి జిల్లాలో

పలుచోట్ల తాలూకా ఆఫీసుల ముట్టడి

ప్రభుత్వ అహేతుక విధానానికి కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల నిరసన

విజయవాడ, సెప్టెంబరు 18

జిల్లా కమ్యూనిస్టు సమితి పిలుపుమేరకు ప్రభుత్వ అహేతుక విధానానికి వ్యతిరేకంగా పశ్చిమ గోదావరిజిల్లాలో పలుచోట్ల తాలూకాఆఫీసులను నేడు ముట్టడి చేసినట్లు ఇక్కడికి వార్తలందాయి.

తాడేపల్లిగూడెంలో

దుమ్ముకాలు గ్రామానికి చెందిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నేడు కొవ్వూరు తాలూకాఆఫీసును రెండుగంటలపాటు ముట్టడి చేశారు.

కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల నాయకత్వాన ముట్టడి జరిగింది. తహశీల్దారుకు వినతిపత్రం అందచేశారు.

శ్రీయుతులు చేకూరిభద్రరాజు, మద్దుకూరి సత్యనారాయణ, మద్దిరాల గోపాలకృష్ణ, మాదిశెట్ల సదసింహారావు ప్రభృతులు ముట్టడికు నాయకత్వం వహించారు.

తణుకు

నిన్న తణుకు తహశీల్దార్ ఆఫీసును కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, యితర ప్రజాసంఘాల కార్యకర్తలు ముట్టడించారు.

అంతకు ముందు పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో నాయకులు ప్రసంగిస్తూ ఉద్యమ ప్రాముఖ్యతను వివరించారు.

ముట్టడి సందర్భంగా శ్రీయుతులు పుల్లేశ్వరరావు, మద్దాలి వెంకటస్వామి, పోలిశెట్టి అప్పారావు, సంగు అంజనేయులుతోసహా మొత్తం 48 మందిని అరెస్టు చేశారు.

నిన్న అరెస్టయిన వారిని నేడు విడుదల చేశారు.

తణుకులో నేడుకూడా తహశీల్ ఆఫీసును ముట్టడి చేశారు.

నర్సరావుపేటలో 960 బస్తాల బియ్యం వెలికితీత

నర్సరావుపేట, సెప్టెంబరు 18

బొరడిపోలను విడుదలచేయకుండా నిల్వ చేసిన 960 బస్తాల బియ్యాన్ని కమ్యూనిస్టు కార్యకర్తలు నేడిక్కడ వెలికితీశారు. అనంతరం 6 బస్తాల బియ్యం పేదలకు ఉచితంగా పంచిపెట్టబడ్డాయి.

ప్రముఖ కాంగ్రెస్‌వాది, పి. సి. సి మాజీసభ్యుడైన శ్రీ కవిలవాయి కోటి రామారావుకు చెందిన శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్ వద్ద బస్తాలు వెలికితీయడం జరిగింది. అంతకుముందు కార్యకర్తలు పురవీధుల గుండా ప్రదర్శనగా వెళ్ళారు. మిల్లును చుట్టుముట్టి దొంగనిల్వలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలిస్తున్న సమయంలో పోలీసులు వచ్చి లాఠీచార్జి చేశారు. కార్యకర్తలకు కొద్దిపాటి గాయాలు తగిలాయి. అయినప్పటికీ కార్యకర్తలు చలించకుండా అక్కడే నిలిచారు. ఇంతలో తహశీల్దారు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వచ్చి యజమానితో చర్చించారు. బొరడిపోలను విప్పి బియ్యం విడుదల చేసేందుకు యజమాని అంగీకరించారు.

అనంతరం కమ్యూనిస్టు కార్యకర్తల డిమాండ్‌పై 6 బస్తాల బియ్యాన్ని తహశీల్దారు ఆఫీసులో పేదలకు ఉచితంగా పంచారు. పంపకం సందర్భంగా కార్యకర్తలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తదితరులు అక్కడే ఉన్నారు.

తర్వాత ఆ ప్రాంతంలో ప్రజలనుద్దేశించి ఏరియాపార్టీ కార్యదర్శి శ్రీ చెంచయ్య, సహాయ కార్యదర్శులు శ్రీ గోపరాజు నాగేశ్వరరావు, షేక్ బుడే ప్రసంగించారు. పోరాటం ద్వారా దొంగ నిల్వలను మరింత పెద్దఎత్తున బయటికితీయవచ్చునని వెలికితీతను స్పష్టంగా నిరూపించిందన్నారు. వెలికితీసిన బియ్యం రేపటినుండి బొరడిపోలలో అమ్మబడుతుంది.

నేటి కార్యక్రమానికి శ్రీయుతులు పోపూరి బాబూరావు, పి. హనుమంతరావు, అంజయ్య, ఎ. సుబ్బారావు, నిత్యయ్య, అంద్రూస్, కె. వీరభద్రుడు, సుబ్బారావు, కె. అంజనేయులు నాయకత్వం వహించారు.

పిడుగురాళ్ళలో కిరోసిన్ అమ్మకం

పిడుగురాళ్ళ, సెప్టెంబరు 18

పల్నాడుతాలూకా పిడుగురాళ్ళ గ్రామంలోని కమ్యూనిస్టుపార్టీ, యువజన సంఘ కార్యకర్తలు ఆక్రమంగా నిలంగిపురం నుండి దాచేపల్లికి రవాణా జరుగుతున్న 144 లీటర్ల కిరోసిన్‌ను లీటరు రూ 1.10 లు చొప్పున 288 బుంధికి వసూలుచేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీయుతులు ప్రేమానందం, కాశింపీరా, దాసరి నాగేశ్వరరావు, జి. కృష్ణమూర్తి, యువజన, విద్యార్థి నాయకులు కె. కోటేశ్వరరావు, యస్. అమృతరావులు నాయకత్వం వహించారు.

త్వరలో టెలికమ్యూనికేషన్ సంబంధాలు

భారత - పాకిస్థాన్ మధ్య

బొంబాయి, సెప్టెంబరు 18

భారత - పాకిస్థాన్‌ల మధ్య 1971 యుద్ధం సందర్భంగా తగ్గు చేయబడిన టెలికమ్యూనికేషన్ సంబంధాలు త్వరలోనే పునరుద్ధరింపబడతాయి.

టెలికమ్యూనికేషన్ల స్టేట్‌మంత్రి ప్రొఫెసర్ పీరేసింగ్ నేగి న్యూఢిల్లీ, బొంబాయి, సికింద్రాబాద్, బొంబాయి, హైద్రాబాద్‌ల మధ్య "అన్ డిమాండ్ ట్రంక్ సర్వీస్"కు ప్రారంభోత్సవం చేస్తూ పైవిషయం తెలిపారు.

ప్రారంభంలో అమృతసర్-లాహోర్‌ల మధ్య టెలి కమ్యూనికేషన్లు పునరుద్ధరించబడతాయన్నారు.

సిమ్లా ఒప్పందం మేరకు తగిన సమయంలో ఉభయ దేశాలమధ్య మామూలు పోస్టల్ సర్వీసులు ఏర్పాటవుతాయన్నారు.

ఆహారధాన్యాల ధరలు పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

1974 ఆగస్టు 31 వ తేదీతో అంతమైన వారంలో వారంలోపు ఆహార ధాన్యాలధరలు 4.1 శాతం పెరిగినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు తెలియజేశాయి.

ఇతర ఆహార పదార్థాలు సాలు, పాల ఉత్పత్తుల ధరలు 3.8 శాతం, ఖాద్య తైలాలు 1.1 శాతం, చక్కెర, దానికి సంబంధించిన ఉత్పత్తులు 2.9 శాతం, పప్పధరకాల ఆహార పదార్థుల ధరలు 1.6 శాతం పెరిగాయి.

అదే కాలంలో సాధారణ జీవనవ్యయ సూచి 2 శాతం పెరిగింది. గత సంవత్సరం సరిగ్గా యిదే కాలంలో 2.7 శాతం జీవన వ్యయ సూచి పెరిగింది.

ఉత్పత్తి చెయ్యబడిన సరుకుల ధరలు 2.8 శాతం, పారిశ్రామిక ముడిసరుకులు, యంత్రాలు, రవాణా పరికరాల ధరలు 1.1 శాతం పెరిగాయి.

వర్తక సరుకుల దళారీ, బియ్యం, గోధుమ, జొన్న, నిజ్జ, పప్పుధాన్యాలు, ఆలూగడ్డ, అల్లపూసు, చక్కెర, బెల్లం, సుగంధద్రవ్యాలు, దార్లెట్లు, బిళ్ళులవగైరా తేయాకు, కాఫీ ధరలు 1.3 శాతం, నుండి 8.2 శాతం వరకు పెరిగాయి.

పెట్రోలు ధర పెంపకంవల్ల

పెట్రోలు, డీజిల్‌ఆయిల్, కిరసనాయిల్ వంటిపెట్రోలుఉత్పత్తుల ధరలను హెచ్చిస్తూ, ఇటీవల ప్రభుత్వం ప్రకటన చెయ్యడంతో అత్యవసర సరుకుల ధరలుకూడా పెరిగి పోయాయని భారత వినిమయదారులసంఘపు పరిశీలన వెల్లడించింది.

అత్యవసర సరుకుల ధరల పెరుగుదలవల్ల, వర్తకులలాభాలు ఒక్కసారిగా 25 శాతం నుండి 40 శాతానికిపెరిగిపోయాయని ఆ సంఘపు చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

అక్టోబరు 2 నుండి కృష్ణా ఎక్స్‌ప్రెస్

హైద్రాబాద్, సెప్టెంబరు 18

సికింద్రాబాదు-విజయవాడల మధ్య అక్టోబరు 2 నుండి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఆర్. రాజన్ నేడు యిక్కడ పత్రికల వారితో చెప్పారు.

దీని వేగం గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌కన్నా ఎక్కువ వుంటుంది. ఛార్జీలు తేడా లేదు. సికింద్రాబాదులో ఉదయం 6.50 గంటలకు బయలుదేరి విజయవాడకు 12 గంటలలోపే చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో విజయవాడ నుండి సాయంత్రం 2.15 గంటలకు బయలుదేరి సికింద్రాబాదుకు సాయంత్రం 7.30 గంటలకు చేరుకుంటుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌కు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ ఎక్స్‌ప్రెస్ విజయవాడ ప్రయాణీకులకు సికింద్రాబాద్ - బొంబాయి, బొంబాయి-సికింద్రాబాదు-టి.టి. ఎక్స్‌ప్రెస్‌లకు సికింద్రాబాదులో కనెక్షన్ లున్నాయి.

పెద్దఎత్తున రిట్రెంచ్‌మెంట్?

అహ్మదాబాద్, సెప్టెంబరు 18

గుజరాత్ వనస్పతి పరిశ్రమలో పనిచేసే దాదాపు 7 వేల మంది కార్మికులు రిట్రెంచ్‌మెంటుకు గురయ్యే ప్రమాదం దాపురించింది.

రాష్ట్రంలో వనస్పతి పరిశ్రమ యజమానులు ఈ సంవత్సరం మొత్తంమీద రు. 90 లక్షలు నష్టం సంభవించవచ్చునని, అందువల్లనే ఉత్పత్తి మందగించిందని గుజరాత్ వనస్పతి ఉత్పత్తిదార్ల అసోసియేషన్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

సత్వర పరిష్కారం లభించకపోవచ్చు

— షేక్ అబ్దుల్లా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

కాశ్మీర్ సమస్యకు సత్వర పరిష్కారం లభించే అవకాశాలేదని, ప్రస్తుతం కొనసాగుతున్న చర్చల సందర్భంగా అంగీకారమేదీలేదని షేక్ అబ్దుల్లా నేడిక్కడ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

రు. 3 లక్షల విలువైన మందులు స్వాధీనం

విజయవాడ, సెప్టెంబరు 20

లైసెన్సులేని ఒక గోడౌన్‌లోవున్నరు. 3 లక్షల విలువైన మందులను డ్రగ్స్ యిన్‌స్పెక్టరు నిన్న యిక్కడ స్వాధీనం చేసుకున్నారు.

పాతబస్తీలోని రియల్ కెమిస్ట్స్ పట్టు చెందిన ఒక గోడౌన్‌నుండి యీ మందులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంస్థ యజమాని హోల్‌సేల్ ధరకన్నా తక్కువ ధరకు మందులు అమ్ముతున్నారని, రిటైలర్లు తెలపటం పోలీసు అధికారులు డ్రగ్ ఇన్‌స్పెక్టరుకు సమాచారం అందజేశారు.

మందుల తనిఖీ యింకా కొనసాగుతున్నది.

ప్రైవేట్ గోడౌన్‌లో ప్రభుత్వ ఆస్పత్రి మందులు

పాత బస్తీలోని మరొక ప్రైవేట్ గోడౌన్ నుండి డ్రగ్ యిన్‌స్పెక్టర్ ప్రభుత్వ హాస్పిటల్ మందులు నిన్న స్వాధీనం చేసుకున్నారు.

దుర్గా ఏజెన్సీస్ షాపుకు చెందిన ఒక గోడౌన్‌లో విశాఖపట్టణం కె. జి. హాస్పిటల్‌కు చెందిన మందులు కనుగొన్నారు. అకౌంట్‌లో పేర్కొనబడని మందులు వున్నాయని, యీ గోడౌన్‌కు కూడా లైసెన్సు లేదని జిల్లా యస్. పి శ్రీ హెచ్. జి. దొర తెలిపారు.

అవినీతి నిరోధకశాఖ డి.ఐ.జి శ్రీయం. వి. థామస్ యీ దాడుల పర్యవేక్షణకై యిక్కడకు వచ్చారు. (ప. వి)

సికింద్రాబాద్‌లో

హైద్రాబాద్, సెప్టెంబరు 20

సికింద్రాబాద్‌లో, ఒక ప్రముఖ బంగారం వ్యాపారి యింటిలో అదాయం పన్ను అధికారులు 10 గంటలపాటు జరిపిన తనిఖీ సాగింది. కొన్ని అభ్యంతరకరమైన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియవచ్చింది.

వివరాలు యింకా అందలేదు. స్వాధీనమైన వస్తువులను యింకా అంచనా వేస్తూనే వున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

గుప్త అస్తులు, పన్నుల ఎగవేతపై దేశవ్యాపకంగా సాగుతున్న దాడులలో భాగంగా జంటనగరాలలో అధికారులు జరిపిన మొట్టమొదటి పెద్దదాడి యిది.

పూనా, సెప్టెంబరు 18

స్థానిక ఆడిటోరియంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌కు గౌరవ పట్టప్రదానం జరిపిన వెంటనే పూనా మున్సిపల్ కార్పొరేషన్ మాజీ సభ్యుడు శ్రీ ఎం. కె. కళ్యాణ్‌కార్ వేదికపైకి వచ్చి పిస్తోలు యిస్తూ సభలో కలవరం సృష్టించారు.

తెలిపారు.

మస్తాన్‌తోసహా ఆరుగురు ఘరానా స్మగ్లర్ల అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 18

ప్రముఖ స్మగ్లర్ సుకిరసారన్ బకియా, మరో 6 గురిని అంతరంగిక భద్రతాచట్టం క్రింద నేడుపరిపాలనా బొంబాయి పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

బొంబాయి పోలీసు కమిషనర్ ఆఫీసు మేరకు ప్రస్తుతం బెంగుళూరులో వున్న సరో స్మగ్లర్ హాజీమస్తాన్‌మిర్జాను కూడా కర్నాటక పోలీసులు అరెస్టు చేశారని బొంబాయి పోలీసులు తెలిపారు.

బొంబాయిలో అరెస్టు చేయబడిన స్మగ్లర్లలో బకియారోహాటు స్టైనివర్ పుంజాజీషా, చంపాలాల్ పుంజాజీషా, రజబలిఖాన్ మెహనీ, నాజాలాల్ దుస్సీజా, కాంతిలాల్ నేమ్‌చంద్‌షా వున్నారు.

బొంబాయి సి. ఐ. డి. క్రైమ్‌బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. పి. పాలకర్ నేటి మధ్యాహ్నం మస్తాన్ మిర్జాను బొంబాయి తీసుకు వచ్చేందుకు బెంగుళూరు వెళ్ళనున్నారు.

స్మగ్లర్లను అంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధించటానికి వీలు కల్పిస్తూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేసిన 24 గంటల లోపుగానే బకియా తదితరులను అరెస్టు చేసేందుకు బొంబాయి పోలీసులు రంగంలోకి దిగారు.

గత వారంలో బెయిల్ పై విడుదలయిన అనంతరం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బకియాను పోలీసులు అరెస్టుచేశారు.

బకియాను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సచేయటం జరుగుతుందని పోలీసులు చెప్పారు.

అరెస్టు చేయబడిన స్మగ్లర్లు అందరిని పూనా సమీపంలోనున్న యరవాడ జైలులో వుంచటం జరుగుతుంది.

రెవిన్యూ, కస్టమ్స్, అవినీతి నిరోధక, సి. ఐ. డి, పోలీస్ అధికారులు సంయుక్తంగా వీరిని పట్టుకున్నారు.

బకియా చికిత్స పొందుతున్న ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌వద్ద పెద్దఎత్తున పోలీసు బలగాలను నియమించారు.

డాక్టర్లు పరిశీలించిన అనంతరం బకియాను కూడా ఏరవాడ జైలుకు తరలించటం జరుగుతుందని రెవిన్యూఇంటిలిజెన్స్‌డైరెక్టర్ శ్రీ యస్. ఎ. గోవిందరాజ్ చెప్పారు.

మరో స్మగ్లర్ యూసఫ్ పటేల్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

బెంగుళూరులో మస్తాన్ అరెస్టు

బెంగుళూరు, సెప్టెంబరు 18

ఘరానా స్మగ్లర్‌గా పేరుమోసిన హాజీ మస్తాన్‌ను బెంగుళూరు పోలీసులు నేడు తెల్లవారుజామున అరెస్టు చేశారు.

"కేవలం యాదృచ్ఛికంగా, అదృష్టవశాత్తూ ఈ అరెస్టు జరిగిందని కమిషనర్ శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. దేశంలోకల్లా పెద్ద స్మగ్లర్‌గా చెప్పబడే మస్తాన్‌కు కోట్లాది రూపాయల ఆస్తి ఉంది. బొంబాయి పోలీసులు తరలించే అరెస్టు బొంబాయి తీసుకు వెళ్తున్నారు.

బెంగుళూరు నగరమధ్యంలో రిచ్‌మాండ్ టౌన్‌లో ఉన్న మస్తాన్ నివాస గృహం చుట్టూగత రాత్రంతాపోలీసులు నిఘావేశారు.

ఇక్కడ అతనికి యిల్లుఉందనే విషయం తప్ప మస్తాన్ అమాకీ గురించి తమకు ఎలాంటి సమాచారం తెలియదని ఈ దాడి నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు చెప్పారు.

ఇటు కమిషనర్నుంచి తర్వాత మస్తాన్ లోపల ఉన్నదో లేదో తెలియలేదు. ఇంటిబయట్లోనే ఒక ట్రక్కుకనిపించింది. పోలీసులుమస్తాన్ ట్రక్కు డ్రైవర్‌వచ్చి యిక్కడ ఎందుకున్నారనిఅడిగారు. సంభాషణల్లో సమాచారం తెలిసింది. బొంబాయిలో ఉంటూ తాను మస్తాన్‌వద్ద పనిచేసానాడని డ్రైవరు చెప్పాడు. అయన సమీప కలుసుకునేందుకే బెంగుళూరు వచ్చానని, మస్తాన్ ఇంట్లోనే ఉన్నారని అన్నాడు. అయితే దగ్గరలోని నివసిస్తున్న వంటమనిషిని పోలీసులు పట్టుకొచ్చారు. తలుపు తట్టాల్సిందిగా చెప్పారు. పరిచయస్తుడి గొంతు విని తలుపు తీసిన వెంటనే పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

కడలూరు (అమినాడు)కు చెందిన మస్తాన్ పై కస్టమ్స్ ఎక్స్‌కైజ్‌లోసహా అనేక రకాల కేసులున్నాయి. తమిళనాడులో తనకు 120 నుండి 160 ఎకరాల మాగాణి భూమి ఉందని పోలీసులు ప్రశ్నించగా మస్తాన్ చెప్పాడు. సూరత్ (గుజరాత్)లో 80 నుండి 120 ఎకరాల భూమి ఉందన్నాడు. బొంబాయిలో బొప్పత్తి వద్ద తన యజమాన్యాన ఉన్న "బొంబాయి గార్డెన్" కోటి రూపాయల ఖరీదు చేస్తుందన్నాడు. మస్తాన్‌ను తీసుకువెళ్ళడానికివచ్చిన బొంబాయిపోలీసు అధికారుకూడా అ గార్డెన్ విలువ కోటి రూపాయలు పైగా ఉంటుందన్నాడు.

స్మగ్లింగ్ నిరోధానికి ఉన్నతస్థాయికమిటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

స్మగ్లింగ్‌ను నిరోధించడానికి ఆర్డినెన్స్ తదనంతర చర్యలు తీసుకునేందుకు మంత్రిత్వశాఖ కార్యదర్శి నాయకత్వాన ఒక కమిటీ ఏర్పరచామని ప్రధాని శ్రీమతి గాంధీ నేటి రాత్రి ప్రకటించారు.

నిన్నటి రాష్ట్రపతి ఆర్డినెన్స్ అనంతరం దేశంలో అనేక అరెస్టులు జరిగాయని ఈ చర్యలను ఉధృతం చేస్తామని చెప్పారు.

ఆకాశవాణికి ఇచ్చిన ఒకఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇలాంటి కమిటీ ఏర్పరచడం ఇదే ప్రథమమన్నారు. దొంగ రవాణా నిరోధానికి ఇంకా ఎంతో చేయవలసి ఉంది. దీనికి ప్రజల తోడ్పాటు, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలు, పట్టణాలు సమిష్టిగా కృషి చేయాలి. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికై సహకరించాలని కోరుతున్నాను. దాంతోపాటు ప్రయోజనం దృష్ట్యా లాభి చేయగలరని ఆశిస్తున్నాను" అన్నారు.

దీక్షిత్ ప్రకటన

దొంగరవాణా నిరోధక దాడులను నిరంతరాయంగా సాగించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడిక్కడ అన్నారు.

మామూలుగా దొంగ రవాణాపై జరుపుతున్న దాడులవల్ల ఆశించిన ఫలితాలు లేనందున అంతరంగిక భద్రతా చట్టాన్ని సవరిస్తూ అసాధారణ చర్య తీసుకున్నామని చెప్పాడు. ఆర్థికనెస్సవల్ల స్మగ్లర్లు ముందుగా జాగ్రత్తపడి ఉంటారని అయనప్పటికీ ప్రభుత్వ దాడులు కొనసాగుతాయని అన్నారు.

అక్టోబర్ 10 న బ్రిటన్ ఎన్నికలు

లండన్, సెప్టెంబరు 18

అక్టోబరు 10 న బ్రిటన్‌లో పార్లమెంటరీ ఎన్నికలు జరుగుతాయని ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేడిక్కడ ప్రకటించారు.

8 నెలల్లోగా దేశంలో ఎన్నికలు జరగవలసి యిదే రెండవసారి అవుతుంది. శుక్రవారం పార్లమెంటు రద్దు చేయబడుతుంది. అంటే ఎన్నికల ప్రచారానికి అధికారికంగా కేవలం మూడు వారాలవ్యవధి ఉంటుంది. ఈ ఏడాది ఫిబ్రవరి ఆర్థిక సంక్షోభంలో కన్సర్వేటివ్ ప్రధాని హీత్ కూడ ఇలాగే స్వల్పవ్యవధిలో ఎన్నికలు జరిపి ఓడిపోయారు.

మార్చి 4 నుండి అధికారం చేపట్టిన మైనారిటీ ప్రభుత్వం నడుపుతున్న విల్సన్, లేబర్‌పార్టీకి పెద్ద మెజారిటీ యివ్వాలిందిగా ప్రజలను కోరుతున్నారు. చాలా వారాల క్రితమే ఎన్నికలు పుకార్లు, ప్రచారం ప్రారంభమైనాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగి దేశం అంతులేని ఆర్థిక సంక్షోభంలోకూరుకుపోయినపూర్వరంగంలో ఎన్నికలు జరగనున్నాయి.

నిక్సన్‌కు కోర్టు సమన్లు

వాషింగ్టన్, సెప్టెంబరు 20

వాటర్‌గేట్ తుంధకోణం కేసులో ప్రాసిక్యూషన్ సాక్షిగా హాజరుకావాలని కోరుతూ మాజీ అధ్యక్షులు నిక్సన్‌కు వాటర్‌గేట్ స్పెషల్ ప్రాసిక్యూటర్ లియాన్ జావర్‌స్కీ నిన్న సమన్లు జారీ చేశారు.

విచారణలో ప్రతివాది సాక్షిగా హాజరుకావాలని కోరుతూ కోర్టు యింతకుముందే నిక్సన్‌కు సమన్లు జారీ చేసింది.

అక్టోబరు ఒకటవ తేదీన అభ్యర్థుల ఎన్నిక సలహాదార్లు అడుగరోపై ప్రారంభపక్షాల్యే విచారణలో నిక్సన్ సాక్ష్యం కావాలని ప్రత్యేక ప్రాసిక్యూటర్ భావిస్తున్నారని ఆయన కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

జపాన్ గెరిలాలలొంగుబాటు

ఫ్రెంచి రాయబారిని గత శుక్రవారం నుండి దెన్మార్కులో నిర్బంధించిన జపాన్ గెరిల్లాలు నలుగురు మొన్న డమాస్కస్‌లో సిరియా అధికారులకు లొంగిపోయారు.

గెరిల్లాలు, తాము విడుదల చేయాలని కాకుండా మరో గెరిల్లా, డబ్బులతోపాటు ప్రత్యేక విమానంలో హేగ్ నుండి సిరియా రాజధాని డమాస్కస్ చేరుకున్నారు.

గెరిల్లాలు తీసుకువచ్చిన డబ్బును తిరిగి ఫ్రెంచి ప్రభుత్వానికి సిరియా అప్పగించింది.

ఐ. రా. స. లో బంగ్లాదేశ్ రాయబారి

ఐక్యరాజ్యసమితిలో మంగళవారంనాడు సభ్యత్వం పొందిన బంగ్లాదేశ్ ప్రతినిధిగా సయ్యద్ అన్వర్‌కరీం నిన్న రాయబారిగా పదవి పత్రాలను న్యూయార్క్‌లో సమర్పించారు.

రైస్ మిల్లులవద్ద బియ్యం అమ్మకం

— గుంటూరులో

గుంటూరు, సెప్టెంబరు 20

కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యాన గుంటూరుకోటా నెహ్రూనగరులో రాజలక్ష్మి రైస్‌మిల్లు, విజయలక్ష్మి రైస్‌మిల్లు వద్ద నేడు కిలో రు. 1.50 చొప్పున అమ్మబడ్డాయి.

ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున అమ్మబడ్డాయి. వందలాది ప్రజలు క్యూలో నిలబడి బియ్యం కొనుక్కుంటున్నారు.

యువజన కార్యకర్తలు, విద్యార్థి, మహిళా సమాజ కార్యకర్తలు భాగ్యం, మాణిక్యం, బాలసంఘం కన్వీనర్ నాగమణి నాయకత్వాన కార్యకర్తలు లింగం భవన్ నుండి నినాదాలిస్తూ పూర్తేగింపుగా వెళ్ళి యీ కార్యక్రమం చేపట్టారు.

రామగుండంలో అరగాన్ గాస్ ఉత్పత్తికి అనుమతి

హైదరాబాద్, సెప్టెంబర్ 20

కరీంనగర్‌జిల్లా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఏటా 98 వేల కన్నాబిక్ మీటర్ల "అరగాన్ గాస్" ఉత్పత్తిచేసేందుకు ఎరువుల కార్పొరేషన్‌కు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

తమ్మారెడి

(1 వ పేజీ తరువాయి)

నిష్టు సమితి కోరుతున్నదని తెలిపారు.

1. పోర్టింగ్, లాడ్జింగ్ సౌకర్యాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను ప్రభుత్వం రాష్ట్రమంతటా తిరిగి నెలకొల్పాలి.

2. వెంటనే అందరికి కొత్తగా విద్యార్థులను చేర్చుకోవాలి.

3. హైస్కూల్ హాస్టళ్ళ విద్యార్థులకు నెలకు రు. 85 మేరకు, కాలేజీ విద్యార్థులకు రు. 125 మేరకు స్కాలర్‌షిప్పు మొత్తాలను పెంచాలి. విద్యార్థినులకు కూడా కొంత మొత్తాన్ని పెంచాలి.

షెడ్యూల్ కులాల జాతులకు చెందిన ప్రతి విద్యార్థికీ స్కాలర్‌షిప్పు, హాస్టల్ సౌకర్యాలు కల్పించాలి.

ఢిల్లీ వ్యాపారుల ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ఢిల్లీలో ఆహారధాన్యాలు, నూనె గింజలు కొట్టు, కిరాణా మార్కెట్లను నేడు మూసివేసి, 3000 మంది వ్యాపారులు ప్రధాని శ్రీమతి గాంధీ నివాసస్థానంవద్ద ప్రదర్శన జరిపారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, తాడికొండ

టెండరు నోటీసు

Roc. No. 46/74 A I D. 18-9-74.

గుంటూరు జిల్లా, గుంటూరు తాలూకా తాడికొండ గ్రామపంచాయతీకి ఈ క్రింద ఉదహరించిన రోడ్ల పనులు, కల్వర్టులు కట్టుట, గదులు కట్టుట, స్టేషనరీ సామానులు 1974-75 సంవత్సరం సప్లయి చేయుటకు తి. 30-9-74 వ తేదీ సాయంత్రం సం॥ 3-00 లకు ఈ పంచాయతీ కార్య నిర్వాహక అధికారిగారిచే గాని, వారిఅనుమతి పొందినవారిచే గాని, టెండర్లు స్వీకరింపబడును. అదేరోజున హాజరైన టెండరుదార్ల సమక్షమందు టెండర్లు 3-30 గంటలకు తెరువబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పద్దు వివరము	ఎస్టిమేటు మొత్తము	దరావత్తు
1.	రోడ్ల పనులు, కల్వర్టులు కట్టుట గదులు కట్టుట	రు. 35,120-00	రు. 1,755-00
2.	1974-75 సంవత్సరానికి స్టేషనరీ సామానులు సప్లయి చేయుట.	—	రు. 100-00

(సం.) సి. హెచ్. బ్రహ్మయ్య,
కార్య నిర్వాహక అధికారి,
తాడికొండ, తి. 18-9-74.

Just Unpacked

1.	A Biography	-Karl Marx	632	9-50
2.	Philosophical Traditions Today	-M. Iovchuk	314	5-00
3.	Art and Social Life	-G. Plekhanov	79	0-95
4.	Materialisums Militans		128	1-60
5.	Lenin and Problems of Literature	-Vladimir Shcherbina	394	6-40
6.	The Young in the Revolution		319	3-00
7.	Scientific Communism and its Falsification by the Renegades		101	1-40
8.	The Road to Life (Book one)	-A. S. Makarenko	274	4-20
9.	The Road to Life (Book two)		453	6-00
10.	Tales of the Mountains and Steppes	-Chinghiz Aitmatov	280	2-60
11.	History of Soviet Foreign Policy		554	6-00
12.	Soviet Uzbekistan		174	3-00
	FOR TINY-TOTS			
1.	Wonder Tales	-Chukovsky		2-00
2.	The White Deer			0-90
3.	Dancing Peron			0-80
4.	Good Manners - Pussies Mustn't Fight	-S. Marshak		0-40
5.	Mousie Goes for Water			0-60

Available with All leading Book-Sellers. For further particulars please contact

VISALAANDHRA PUBLISHING HOUSE, VIJAYAWADA-2.

VISALAANDHRA BOOK HOUSE, HYDERABAD.

UNION PUBLIC SERVICE COMMISSION

Advt No. 38

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1. One SSO-I, Aero Dev Estt, B'lore, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-50-1250 (likely to be revised). Age: Pref below 40 yrs. EQ: II Cl Deg in Mech Engg. 4 yrs exp in aircraft struct design.

2. One SSO-I, D'te of Tech Dev & Prod (Air), Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-50-1250 (likely to be revised). Age: Pref below 40 yrs. EQ: II Cl Deg in Aero/Mech Engg. 4 yrs exp in inspection of Aircraft Aero-Engine during manufct/overhaul/maintenance.

3. One SSO-I, D'te of Tech Dev & Prod (Air), Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-50-1250 (likely to be revised). Age: Pref below 40 yrs. EQ: II Cl Deg in Elect Engg. 4 yrs exp on generating sets, elect power equipment or stellarid lighting equipment.

4. Two SSOs-I, D'te of Tech Dev & Prod (Air), Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 700-50-1250 (likely to be revised). Age: Pref below 40 yrs. EQ: II Cl Deg in Elecon/Telecom/Elect Engg with specialisation in Elecon. *Or* II Cl Master's Deg in Phy with specialisation in Radio/Wireless/Telecom. 4 yrs exp in inspection/testing/operation & maintenance of radar installations/communication & navigational equipment.

5. One SSO-I, Def Elecon Res Lab, Hyderabad, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-50-1250 (likely to be revised). Age: Pref below 40 yrs. EQ: II Cl Deg in Telecom Engg. *Or* II Cl Master's Deg in Phy with Elecon as one of the subjects. 4 yrs exp in design & dev work in digital circuitry related to communication or radar systems & thorough knowledge of integrated circuits applications.

6. Two SSOs-I, D'te of Tech Dev & Prod (Air), Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 700-50

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ఎన్నికల ప్రకటన

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నియమావళిలోని 12 (1) (iv) నిబంధనక్రింద రాష్ట్రంలోని వివిధసాంస్కృతికసంస్థలతరఫున 15 మందిసభ్యులు ఎన్నికకావలసి వుంది.

ఈ సందర్భంలో ఎన్నికలలో పాల్గొనటానికి వివిధ సంస్థలను అకాడమీ గుర్తించవలసి వున్నది. సంగీతం, నృత్యం, నాటకం, చలనచిత్ర రంగాలలో కృషి ప్రధాన కార్యక్రమంగా పనిచేస్తున్న రాష్ట్రంలోని సంస్థలన్నీ గుర్తింపుకు అర్హత కల్గినవి.

31-7-74 నాటికి మూడుసంవత్సరాలుగా పనిచేస్తూ, అనాటికి రిజిష్టర్డుఅయి ఒక సంవత్సరం నిండిన సంస్థలన్నీ అకాడమీ గుర్తింపుకోసం దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

దరఖాస్తులు 20-10-1974వ తేదీలోగా అకాడమీ కార్యాలయానికి రిజిష్టర్డు పోస్టుద్వారా అందచేయాలి. దరఖాస్తులోపాటు :

1. సంస్థయొక్క 1973-74 వ సంవత్సరం ఆడిట్‌చేయబడిన లెక్కల పట్టిక.
2. సంస్థయొక్క కార్యక్రమాల సంక్షిప్త వివేదిక.
3. సంస్థ కార్యవర్గ సభ్యుల జాబితా.
4. సంస్థయొక్క నియమావళిప్రతి.
5. రూ.20లు-ఇరువై రూపాయలు,రుసుం(మనియార్డరుద్వారా)పంపించవలెను.

1974-75 సంవత్సరానికి గుర్తింపుకోసం ఇంతవరకే పంపిన దరఖాస్తులు ఈ ప్రకటనక్రిందే పంపించినదరఖాస్తులుగా గ్రహించబడును గుర్తింపు దరఖాస్తులు పలితాలు 30-10-1974 నాటికి ప్రకటింపబడును. ఈ విషయములో అకాడమీ వారిదే తుది నిర్ణయం.

ఇతర వివరాలు కావలసినవారు యీ దిగువ చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

స్పెషల్ ఆఫీసర్,
ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ,
కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు-4.

6 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం,1984 (సెకండ్ ఇష్యూ)

జారీ విలువ రూ. 99 శాతం

ఋణ సేకరణ 1974 సెప్టెంబర్ 27 న ప్రారంభమవుతుంది

సుమారు రూ. 12.75 కోట్లు మొత్తం వసూలు కాగానే నోటీసు లేకుండానే ఋణ సేకరణ నిలిపివేయబడుతుంది. ఎట్టి పరిస్థితిలోనూ 1974 సెప్టెంబరు 30 న పనివేళ ముగింపు సమయాన్ని మించి ఋణ సేకరణ జరగదు.

దిగువ పేర్కొన్న కార్యాలయాలలో ఋణ సేకరణకు దరఖాస్తులు స్వీకరించబడుతాయి.

(ఎ) అహ్మదాబాదు, బెంగుళూరు, బొంబాయి, (పోర్టు మరియు వైకుంఠపుర), కలకత్తా, హైదరాబాదు(నెం. 6-1-56 అనెక్సీ బిల్డింగు,సైఫాబాదు, సెక్రటేరియట్ రోడ్), కాన్పూరు, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీ, పాట్నాలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు.

(బి) జైపూర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీరు, మరియు జైపూర్‌బ్రాంచి,

(సి) హైదరాబాదు నగరంలో తప్ప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనులు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచీలు.

(డి) (సి) అంశంలో పేర్కొన్న బ్యాంకులు లేనిపోట్ల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైనపేర్కొన్న కార్యాలయాలు, లేక బ్రాంచీల నుంచి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

లేఖలు

ప్రభుత్వమే నాణ్యమైన సరకుసప్లయి చేయరాదా?

మహాశయా :

ఇటీవల కాకినాడ,విజయవాడ మొదలైన పట్టణాలలోని చిల్లర కిరాణా వర్తకులుపద్ద నుండే ఆహార పదార్థాలను పూర్తిగా విక్రయించి ప్రభుత్వమేనాణ్యమైన కర్రీనిరోధక చట్టములో నిర్దేశించిన నాణ్యముగల ఆహార పదార్థములు సప్లయిచేసే బాధ్యత తీసుకొనే వరకు, ఆ సరుకుల కొనుగోళ్ళు మానేయాలనితీర్మానించు కొన్నందున యీచిల్లర వ్యాపారస్థులు ప్రజలకు సహకరించ్యరుండా యిబ్బంది కలుగజేస్తున్నారని జిల్లా అధికార్లు, పోటా, బిడా నాయకులు ప్రచారం చేస్తూ వున్నందున యీ పరిస్థితికి దారితీసిన మూలకారణాలను వివరించ వలసిన బాధ్యత యీ సంఘ పువ్వగ నిర్వహించవలసి వుంది.

కర్రీ జరిపేవారిని శిక్షించకుండా వదలి వేయమని చిల్లర వర్తకులు ప్రభుత్వాన్ని ఎప్పుడూ కోరలేదు. ఉత్పత్తి స్థాయిలోనే కర్రీని నిరోధించమని కోరినాము - వారిని వదలివేసి ఆ సరుకులను కల్గివున్న నేరానికి చిల్లర వర్తకులను శిక్షించితే కర్రీ ఆగిపోదని విన్నవించాము - కొన్ని ముఖ్యమైన సూచనలు చేసి అమలు జరపమంటే 10 సంవత్సరములైనను ఎట్టి తయారుత్పత్తి స్థానంలో తీసుకోలేదు. ఉదాహరణకు పప్పులకు రంగువేయకుండా మిల్లులలో నిరోధించమన్నాం. బెల్లంలో హైడ్రోసల్ఫేటు మొదలగునవి చేర్చకుండా ప్రత్యామ్నాయమైన నిరాపాయకరపద్ధతిని ప్రవేశపెట్టమని కోరాం. కాని పై రెండు సూచనలను ఏ మాత్రం అమలు జరపలేదు.

తూ. గో. జిల్లాలోని కిర్లంపూడి ప్రాంతములో 400 లకు పైగా చెరకు క్రషర్లతో బెల్లం వండే బట్టీలున్నవి. ఒక్కబోటనైనా వారి బెల్లం శాంపిలు తీసి శిక్షిస్తే కర్రీ ఆగిపోతుంది. కాని ఒక్కరిమీదనైనా కేసు పెట్టబడలేదు. శిక్ష పడనూలేదు. ఎందుకు చర్య తీసుకోరంటే వారంతా భూస్వామ్య వర్గానికి చెందినవారు. వారిమీద కేసులు పెట్టితే తిరుగబడతారు. కాంగ్రెసు పిట్టీవ్యక్తులు.

వారు తయారుచేసే బెల్లం అమ్మిన పాపానికి చిల్లర వర్తకునికి 3 నెలల జైలు శిక్ష రు. 1000 లు జరిమానా ప్రభుత్వం ప్రసాదిస్తుంది. ఇది ప్రజారోగ్యం కొరకు కాంగ్రెసు ప్రభుత్వం తీసుకొనే చర్య.

మన ప్రాంతంలో వండే పప్పువాణ్యాలు చట్టం ప్రకారం నాణ్యత గలిగి వుండవు. కందులు కొత్త సరుకుకానే 25శాతం వరకు పుచ్చిపోయిన గింజలున్నవి. మార్కెట్టుకు అమ్మకానికి రైతులు తెచ్చి అమ్ముచున్నారు. అమ్మకానికి వచ్చిన సరుకులను చట్టరీత్యా నాణ్యము అవి కల్గివున్నవో లేవో చూచి చెప్పే బాధ్యత ప్రభుత్వం తీసుకోవడంలేదు. లేటరేటరీలో చూచినతప్ప వాటి నాణ్యతను కంటితో చూచి యెవ్వరూ చెప్పలేరు. తనకు నాణ్యమైన దని రోచి కొన్నదానినుండి ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు శాంపిలు తీసుకొనివెళ్ళి సబ్ స్టాండర్డు అని రుజువైతే "కర్రీ" నేరం క్రింద దారుణమైన శిక్ష వర్తకునికి విధిస్తున్నారు.

ఇక వేరుశనగ నూనెలో 3 శాతం కంటే అన్యపదార్థాలు ఎక్కువగా వున్నవని, మిర్చి స్టాండర్డు సరిగా లేదని, పంచదారలో తేమ యెక్కువవుందని, లేదా తీపిపదార్థములోపించిందని,పనుపు పొడిలోలోలు(పైపొర) జతపరచినందున చేరిన తుక్కు ఎక్కువగా వుందని, ఆ వాలలో నూనె తక్కువవుందని చిల్లరవర్తకులపై కేసులుపెట్టి వేధిస్తూ వున్నారు.

ఈ కర్రీ నిరోధక చట్టములో సబ్ స్టాండర్డు సరుకులు కల్గివున్న నేరానికి, రంగువేసిన పప్పులు, బెల్లం కల్గిననేరానికి నిరపాయకరమైన కర్రీకు ఉదాహరణకు వేరుశెనగ నూనెలో నువ్వుల నూనెకర్రీ, కనగనుండిరో బఠానీనుండి కర్రీ మొదలగు వాటినిన్ని, నేతిలో జంతువుల కొవ్వు మొదలగునవి కర్రీ జరిపిన వాటికిన్ని శిక్ష ఒక్క విధంగానే వుంటున్నది. వారందరిపైని "కర్రీ" జరిపినట్లు మాత్రం ప్రాసిక్యూషన్ చేస్తారు. నేరస్వభావాన్ని బట్టి శిక్ష విధించే సూత్రం యీ చట్టంలో లేనే లేదు.

ఈ అన్యాయాలకు గురియైన వర్తకులు కొందరు జరిమానా చెల్లించలేక అప్పీలు చేసుకోవానికి ఆర్థికసోమకు లేక జైలులో శిక్ష అనుభవిస్తూవుంటే ఈ అన్యాయపట్టాన్ని సవరించాలని కోరే చిన్న వర్తకులపైకి అమాయకులైన సామాన్య ప్రజలనుఎగద్రోలి వారిని ప్రభోకరులుగా చిత్రించే అవకాశాన్నున్నాడు. కర్రీకి మూలకారకులైన వారి జోలికిపోని ప్రభుత్వపు లంచగొండి యంత్రాంగం, హోల్‌సేల్ వ్యాపారస్థులకు కూడా అనుకూలంగా వారసలు చేస్తూ చిల్లర వర్తకులే కర్రీదారులుగా ప్రజల ముందు చిత్రిస్తూ బాధిస్తూ వుంది.

ఈ పరిస్థితిని ఏ మంత్రికి వివరించినా మంచిసరుకు అమ్మితే మీకు భయమెందుకు; అంటారే గాని పరిస్థితిని పానుభూతితో ఆకళింపు చేసుకొన్నవారెవ్వరూ కనిపించలేదు. "అయ్యా ! మీరపకాయలుకూడా కర్రీ" అని కాంపిల్సు తీసుకుంటారని ఒక మంత్రిగారికి చెప్పితే, "మీరపకాయలను బాగా కడిగి ఎండబెట్టి అమ్మండని", "మంచి సరుకులు తెలియకుండలేదు వాటినే మాకు సప్లయిచేసే బాధ్యత తీసుకొండని కోరితే "మా తేలా తెలుస్తుందని" సహాధానం చెప్పే మంత్రుల వద్దకు వెళ్ళి విసిగివేసారి యీ నిర్భాగ్యులు ఒక తీర్మానం చేసుకొన్నారు.

"ప్రభుత్వ చట్టంలో నిర్వచించినన్యాయగల్గిన సరుకులు సప్లయిచేసే బాధ్యత ప్రభుత్వము తీసుకోనంతవరకు ఆహార పదార్థాల వ్యాపారాన్ని విరమించాలని, వున్నసరుకును పూర్తిగా విక్రయించివేయాలనేది ఆ తీర్మాన పాఠాంశం. ఈ తీర్మానం వారిలోగల సదుద్దేశాన్ని, ప్రజల ఆరోగ్యంపట్ల వారికిగల ఆసక్తిని కనుబరచుచున్నదేగానిపరోక్ష విధంగా వక్రీకరించుటకు ఎంతమాత్రం వీలు లేదు. వారివద్ద ఆహారపదార్థాల నిల్వలుంచుకొని తలుపులు మూయడంలేదు. అవకతవక చట్టాలవల్ల వ్యాపారాన్ని నిలిపివేసి కడుపు మాడ్చుకుంటూ వున్నారు. ఈ చర్యవల్ల ప్రజా సామాన్యానికి సరుకులు అందుబాటు తగ్గి సంకటస్థితి కలుగవచ్చునని ముందుగానే వూహించి మా నిర్ణయాన్ని ఒక నెల ముందు ఆరోగ్య శాఖామాత్యులు రాజమండ్రికి తూ. గో. జిల్లాకలెక్టరుగారికి, పోలీసు సూపరింటెండెంటుగారికి, ముఖ్యమంత్రిగారికి, తెలియపరచినాము. పరిస్థితులను విషమించకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

రహస్యమం ప్రభుత్వంలోని అంతగొండి అధికారులకు, విద్యుత్ ధర్మాన్ని నిర్వర్తించని మంత్రులకు వ్యతిరేకంగా నిర్వహించవలసితోంది కాబట్టి,ప్రజాస్వామిక వాదులు యీ చిల్లర వర్తకుల న్యాయమైన కోర్కెలకు అనుకూలంగా వారికి సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
మద్దాళి వీరవ్యయగుప్త
ఉపాధ్యక్షుడు, తూర్పుగోదావరిజిల్లా,
రిటెయిల్ అండ్ హోల్‌సేల్, కిరాణా,
మర్చెంట్సు అసోసియేషన్, కాకినాడ.

ప్రభుత్వానికి సవాల్

మహాశయా

కాకినాడలో ఆహార చిల్లర వర్తక సంఘం జిల్లా కలెక్టర్‌కు ఒక హెచ్చరిక సవాలు విసిరారు. తమ దగ్గరవున్న సరుకులను అమ్మివేసి తర్వాత జిల్లాకలెక్టర్ సరుకులను సరఫరాచేసి, ఏధరకు అమ్ముమంటే ఆ ధరకే అమ్ముతామని హెచ్చరిక చేసి సెప్టెంబరు 1 నుండికొట్లుమూసివేశారు.

దానితో ప్రజలు అంపోళన చెంది కలెక్టర్‌వద్దకు "సరుకులులేక కష్టమైనాం. వెంటనే కొట్లు తెరిపిస్తే, ఏపూట నిధరాన బతకడానికి, సరుకులు కొనుక్కోడానికి వీలౌతుంది. అదికాకపోతే మీరు ఆహారపు సరుకులు వారికి అందచేస్తే కంట్రోలు రేటుకు వారు అమ్ముతామంటున్నారు కాబట్టి సరుకులు తెచ్చిపడేయండి. వారు అమ్ముతారు" అని ప్రజలు వత్తిడి చేయాలని వ్యాపారుల ఉద్దేశం. అవిధంగా ఆ కంట్రోలు సరుకును సంపాదించి, కొంత దాచి, మిగిలినది బ్లాక్‌మార్కెట్ చేయాలని వారి ఆశ. అది నిజమా కాదా ఆలోచించాలంటే గ్రామాలలో పట్టణాలలో పందదారు కోటా వ్యాపారస్థులు చేసే మోసాలుచూస్తే అర్థమవుతుంది.

ఏ చిల్లర వర్తకులుకూడ కర్రీచేసే వ్యాపారస్థుని పేరు బైటపెట్టరు. టోకు వ్యాపారస్థుని పేరు ప్రకటించరు. ప్రకటించినా నేను మంచిసరుకే యిచ్చానని బుకాయిస్తాడు. కర్రీసరుకుని తనకొట్లోగాని,గోదాములోగాని, ఇంట్లోగాని ఎక్కడు వుంచడు. టోకు వ్యాపారి కర్రీ సరుకును చిల్లర వర్తకునికి చాకగా, అమ్మ, మంచిసరుకురేటుకే అమ్మమని సంహా యిస్తాడు. అందుకే చిల్లర వ్యాపారి కర్రీ సరుకుతెచ్చి అమ్ముతున్నారు.

కాకివాత వర్తకులు తమ కొట్లను మూసివేసేముందు ప్రభుత్వానికి హెచ్చరిక చేయటమే కాకుండా సవాల్ చేస్తున్నారు.

అందుకే ప్రభుత్వం గాని, జిల్లా అధికారులు గాని వెంటనే అత్యవసర పరిస్థితి, ఆహార పరిస్థితిని తీసుకుని మిల్లులను, బిల్వలను స్వాధీనం చేసుకుని ప్రజల బాధలను నివారిస్తారని ఆశించవచ్చునా ఇట్లు

సి. రామభద్రరావు, రాజమండ్రి.

దొంగిలించబడిన మోటార్ల పట్టివేత

మైలవరం, సెప్టెంబర్ 15

మైలవరం, చెర్లగుం గ్రామాల్లో పొలాల్లో వున్న మోటార్లను దొంగిలించడం ఎక్కువైంది.

ఇటీవల ఇలాగ దొంగతనాలను అరికట్టడానికి మైలవరం సర్కిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారావు, ఎస్. ఐ. వి. రాజప్రసాద్, ఎస్. ఐ. చెంకటేశ్వరరావు, ప్రత్యేకపోలీసు గార్డ్, చేతన్ సాహెబ్‌లను కస్టడీలోకి తీసుకొని విచారణ ప్రారంభించారు.

ఈ నేరాలను రాత్రి సమయంలో చేసి నట్లు వారు ఒప్పుకొని, ఇచ్చిన అధారాల మీద సబ్ ఇన్‌స్పెక్టరు లెంకు మోటార్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలుస్తోంది.

దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది.



రేడియో

అదివారం సెప్టెంబరు 22
శకం 1896 భాద్రపద 31

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (7140 కిలోహెర్జ్)

6.00 వందేమాతరం;6.10 భక్తిరంజని; 6.40 సూక్తి ముక్తావళి; 8.20 పద్మ సోమేశ్వరరావు, వీణ; 9.10 పద్మ సోమేశ్వరరావు, వీణ; 9.30 మీరుకోరినపాటలు; 1.10 చిత్రసీమ; 1.30 రంగవల్లి; 3.00 నాటక సప్తాహం, ప్రొఫెసర్ పరబ్రహ్మం నాటిక; 5.30 సి. హెచ్. కృష్ణశంకరరావు నీలకంఠరావు యశ్వంత్‌అప్టే, తబ్లా; 7.45 తుమసపుపాటలు; 7.50 చిత్రసీమ; 8.15 ఏ కాన కరంగిణీ; 8.30 ఊసవర గేయాలు; 8.45 లలితసంగీతం; 9.30హరికథ; 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (1380 కిలోహెర్జ్)

6.00వందేమాతరం; 6.05 భక్తిరంజని; 7.30 చెళుకులు; 11.45 కల్పలత; 1.20 చిత్రతరంగిణి; 1.30 రంగవల్లి 2.10 తిరుపతి పొన్నారావు, వయొలిన్; కె. జ్ఞానానందం, మృదంగం; 3.00 నాటకసప్తాహం (హైద. రిలే); 6.20 బుర్రకథ; 8.30 జానపదగేయాలు; 9.30 హరికథ (విశాఖపట్నం నుండి రిలే); 10.30 ప్రసార సమాప్తి.

రేడియో మెకానిజం

రేడియో మెకానిజం నేర్చుకొనుటకు పూర్తికోర్సు సంక్షిప్తపుస్తకములు రు. 17. రేడియో & టెలివిజన్ కోర్సు 6 నెలలు పోస్టర్ ట్యూషన్ తెలుగులోకలవు. వివరములకు రు. 1/- యం.ఓ. చేయండి. శుభాష్ రేడియోహౌస్, నకిరేకల్, నల్లగొండ, ఎ.పి.

అప్పు లభించును

రు. 1,0000 కు తక్కువకానివి కుదరవు. ఇంకా అంతకుమించిన ఏ పెద్ద మొత్తాలైనా స్థిరాస్తులు, పరిశ్రమలు, విలువైన సెక్యూరిటీలపై సరసమైనవడ్డీ, దీర్ఘకాలిక సులభ వాయిదాలపై తిరిగి చెల్లింపు పద్ధతిని ఏర్పాటుచేయబడును. సత్వర నిర్ణయాలు, శీఘ్ర పరిష్కారాలు, మీప్రభిపాదనవివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వ ఫిక్ ఫైనాన్సకార్పొరేషన్
కాంతినివాస్, సెకండ్‌ఫ్లోర్, ప్రార్థనసమాజ్
292/302, ని. పి. రోడ్డు,
బాంబాయి-4 టెలిఫోన్ : 881131

ఎయిర్ మెన్ లరిక్రూట్ మెంట్

ఎలక్ట్రీషియన్ గ్రేడ్ రాడార్ మెకానిక్స్ (గ్రూపు I), ఇతర సాంకేతిక గ్రేడ్స్ (గ్రూపు II), సాంకేతికంకాని గ్రేడ్స్ (గ్రూపు III నుండి V వరకు) కొరకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎయిర్‌మెన్ రిక్రూట్‌మెంట్ వెంకటేశ్వర యూనివర్సిటీ, అర్బన్‌జిల్లాకు, సైకాలజీ డిపార్టుమెంటు, తిరుపతి (అం. ప్ర.) వద్ద 23-9-1974 ఉదయం 8 గంటలకు జరుగుతుంది.

అర్హత : అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు మాత్రమే అయిఉండాలి.

వయస్సు : (1)గ్రూపు I : 15-8-1952 మరియు 15-8-1956 మధ్య పుట్టినవారుమాత్రమే; (2) గ్రూప్ II నుండి V : 15-8-1955 మరియు 15-8-1958 మధ్య పుట్టినవారుఅర్హులు.

విద్యార్హతలు : ఎలక్ట్రీషియన్స్ (గ్రూపు I) కేంద్ర ప్రభుత్వ సర్టిఫికేట్ సర్వీసెస్‌లో రిక్రూట్ అవదానికి రాష్ట్ర పాలిటెక్నిక్ నుండి కనీసం రెండవ తరగతి డిప్లొమా లేదా బి. టి. బి. నుండి రెండవ తరగతి భారతీయ అప్రెంటిస్ షిప్ కోర్సు సర్టిఫికేట్ (భారత ప్రభుత్వంచే గుర్తింపబడినది.) డిప్లొమా సర్టిఫికేట్ ఎస్.ఇ.ఇ.ది అయివుండాలి. II రాడార్ మెకానిక్స్ (గ్రూపు I) ఎలక్ట్రానిక్స్ ఒక సబ్జెక్టుగా టెలికమ్యూనికేషన్ / రేడియో / ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పరీక్షలో డిప్లొమా లేదా బ్రిటిష్ రేడియో ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్మీడియెట్ పరీక్ష లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఇండియా గ్రాడ్యుయేట్ షిప్ యొక్క ఇంటర్మీడియెట్‌పరీక్ష (III ఇతర సాంకేతిక రాని గ్రేడ్లు : మెట్రిక్ లేదా దానితో సమానమైనది. సాంకేతిక గ్రేడ్లకు భౌతిక, రసాయనశాస్త్రాలు, గణితం అవసరం. అన్ని గ్రేడ్లకు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం ((వ్రాయడం, మాట్లాడడం) అవసరం.

కనీస శారీరక అర్హతలు : ఎత్తు : ఎడ్. టి. డి. గ్రేడ్ 165-10 సెం. మీ. ఐ. ఎ. ఎఫ్/పి-175 సెం.మీ, జి. టి. బి. 167-04 సెం.మీ. ఇతర గ్రేడ్‌లు 152-40 సెం.మీ. బరువు : 47,07 కిలోలు, ఛాతి : 76-20 సెం. మీ. 81-28 సెం. మీ. వరకు పెంచగల గాలి. కంటిచూపు, వినడం, ఆరోగ్యం చురుకుగా ఉండాలి. చెవులో గుబిలి ఉండరాదు.

శిక్షణ కాలంలో జీత భత్యాలు : గ్రూపు - I : మొత్తం నెలకు రు. 203. శిక్షణ పొందిన తరువాత నెలకు రు. 280. తర్వాత నెలకు రు. 513.

గ్రూప్ -II నుండి V : మొత్తం శిక్షణ కాలంలో నెలకు రు. 150 నుండి రు. 158 (కేటాయించిన గ్రేడు, గ్రూపుమీద ఆధారపడి) శిక్షణ కాలం తర్వాత నెలకు రు.175 నుండి రు.215 తరువాత రు.416 నుండి రు.488 వరకు పెరుగును. (కేటాయించబడిన గ్రేడ్, గ్రూప్ సరుసరించి) అవసరంగా ఉచితంగా ఆహారం, వసతి, మొదటిసారిగా బట్టలు,దైర్యం, ఆటలు. కావలసిన సర్టిఫికెట్లు : (ఎ)మెట్రిక్/ఎస్.ఎస్.సి./హెచ్.ఎస్.సి. ఎస్.ఎస్.ఎల్.సి. అసలు రోల్డు ఆఫ్ ఎచ్యుకేషనల్ సర్టిఫికెట్, మార్కుల పత్రం/మార్కుల మెమొరాండం, ట్రాన్సఫర్ సర్టిఫికెట్లు & ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు అనుమతించబడవు. (బి) ఐ.టి.ఐ. అభ్యర్థులకు అసలు డిప్లొమా సర్టిఫికెట్/జారీయ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ లేదా బ్రిటిష్ రేడియో ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ గ్రాడ్యుయేట్‌షిప్ యొక్క ఇంటర్మీడియేట్ పరీక్ష పాస్ సర్టిఫికెట్ లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఇండియా) గ్రాడ్యుయేట్‌షిప్ యొక్క ఇంటర్మీడియేట్ పాస్ సర్టిఫికేట్. (సి) గడిచెంద్ ఆఫీసర్/ప్రధానోపాధ్యాయుడు/ప్రిన్సిపాల్‌చే గడచిన అనుభవాన్ని సంతకంచేయబడిన నడకడి సర్టిఫికెట్. (డి) ఆంధ్రప్రదేశ్ కాక యితర రాష్ట్రాలకుచెందిన అభ్యర్థులు వారితల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో సెంట్రల్/స్టేట్ ప్రభుత్వ పబ్లిక్ అండర్ టేకింగ్/ఆఫీసులలో పనిచేస్తున్నవారు వారు పనిచేస్తున్న ఆఫీసునుండి సర్టిఫికెట్ తీసుకోవాలి.

నోట్ : ఒకసారి తిరస్కరించబడిన అభ్యర్థులు గడచిన పరీక్ష జరిగి 3 నెలలైతే తిరిగి హాజరుకావచ్చును.నెల్కన్ తగిన పెన్సిలు, మెడికల్ పరీక్షలపెన్సిలు 6 నుండి 8 రోజులు జరుగుతాయి. అభ్యర్థులు తమకు తామే బోర్డింగ్, లాడ్జింగ్ వసతులు ఏర్పరచుకోవాలి. తమ పెన్ను, ప్రాముఖనే కాగితాలు వారే తెచ్చుకోవాలి.

మొదటిరోజు అంగీకరించబడిన అభ్యర్థులే తరువాతరోజులలో అంగీకరించబడుదురు.

మాతృభూమి సేవకొరకు ఎయిర్‌ఫోర్సులో చేరండి.

davp-682 (191/74.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ప్రకటన

పొగాకు క్యూరింగ్ నిమిత్తం 1971-72, 1972-73 మరియు 1973-74 సీజనులలో ఏ ఒక్క సీజనులోనైనా బొగ్గు తీసుకున్న వర్తకులకు తెలియజేయడమేమనగా 1974-75 సంవత్సరపు సీజనులోకూడా బొగ్గు తీసుకొనదలచిన ఎడల కంపెనీవారి అడ్రసులకు పంపిన సర్క్యులర్ ప్రకారం, పూర్తి చేయ వలసిన నిబంధనలను పూర్తి చేసి, వారియొక్క బొగ్గు అవసరాలను సింగరేణి కాలరీస్, హైద్రాబాద్ ఆఫీసులో నమోదు చేయించుకొనవలసిందిగా కోరబడుతున్నారు.

ఛీఫ్ సేల్స్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.
పోస్టుబాక్సు నెం. 18 హైద్రాబాద్ - 500004.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ప్రకటన

కృష్ణాజిల్లా నందిగామ, కంచికచర్ల ప్రాంతపు పొగాకు పండించు రైతులకు తెలియజేయుట మేమనగా, 1974-75 సంవత్సరపు సీజనుకు తమ బొగ్గు అవసరాలను, కొత్తగూడెం కాలరీ నుండి లారీల ద్వారా పొందదలచిన రైతులు,1973-74 సంవత్సరంలోతాము పొగాకువేసిన విస్తీర్ణం తమ ద్వారను లైసెన్సు (ఎస్. ఫారం లేక మొక్క ఫారం)లో సెంట్రల్ ఎక్సైజు అధికారులచే ధృవపరిపించి,తమ యొక్క దరఖాస్తుతో బాటు జతపరచి సింగరేణి కాలరీస్, కొత్తగూడెం, లేక హైద్రాబాదు ఆఫీసులలో నమోదు చేయించుకొనవలసిందిగా కోరబడినది.

సీజనుకు సరాలములో బొగ్గు అందుటకు యిప్పటినుండే రైతులు తమ పేర్లను నమోదు చేయించుకొని మూల్యం చెల్లించి బొగ్గు తోలుకొనవచ్చును.

ఛీఫ్ సేల్స్ మేనేజరు,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 18, హైద్రాబాద్-500004.

మోడలింగ్ (ఫ్యాషన్ పెరేడ్) పోటీలు (స్త్రీలకు మాత్రమే) అక్టోబరు నెలలో జరుపబడును.
వివరాలకు : నటరాజ నృత్యనికేతన్; విజయవాడ-10.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామచంద్రారావు. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ • 520004 R. No. 1138/57.